
రామాయణం

# అయోధ్యకాండ లోని ఆణిముత్యాలు





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని గీతా దీక్ష వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) గీతా దీక్ష వారి వెబ్ సైట్: http://geetadeeksha.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో గీతా దీక్ష వారి వెబ్ సైట్ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## గీతా దీక్ష వారి వెబ్ సైట్:

## http://www.geetadeeksha.com



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# అయోధ్యాకాండము లోని
# ఆణిముత్యాలు



## 1. 'ఒట్టు' నాకు తెలియదు తల్లీ!

(భరతుని ఆక్రందన)

## 2. కచ్చిత్ సర్గము

(శ్రీరామచంద్రుని కుశల ప్రశ్నలు)


(అనుసరణ) రచన :

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు

M.Tech.



## సతీ సమేత అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు


Address :

Flat No.5; Plot 61,

Siddardha Apartments,

Siddardha Nagar,

Hyderabad - 500 038, A.P, India

E-Mail : deekshitulu_a@yhaoo.com

Mobile : 9393021360

Website: http://www.geetadeeksha.com/

శ్రీరస్తు　　శుభమస్తు　　అవిఘ్నమస్తు

# అయోధ్యాకాండము లోని ఆణిముత్యాలు



## 1. 'ఒట్టు' నాకు తెలియదు తల్లీ!

**(భరతుని ఆక్రందన)**

## 2. కచ్చిత్ సర్గము

**(శ్రీరామచంద్రుని కుశల ప్రశ్నలు)**

(అనుసరణ) రచన :
**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**
M.Tech.



**అయోధ్యాకాండములోని ఆణిముత్యాలు**

మొదటి ప్రచురణ
**ఏప్రిల్ 2009**

రచన
**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**
M.Tech.

**వెల : అమూల్యం**

ప్రతులకు :
**ఫ్లాట్ నెం. 5, ప్లాట్ నెం.61, సిద్ధార్థ నగర్,**
**హైదరాబాద్ - 38. ఫోన్ : 040-23814379**

డి.టి.పి. & ప్రింటింగ్ :
**కె. మురళీ కృష్ణ**
**9848515109**



## ముందుమాట

అయోధ్యాధీశుడు దశరథ మహారాజు. కౌసల్య అతని పట్టమహిషి. సంతానం కలుగని రాజు సుమిత్రను రెండవ భార్యగా స్వీకరించాడు. దేవతలచే కొనియాడబడే పరాక్రమవంతుడైన మహారాజుకు సంతానం చింత అలాగే వుండిపోయింది. కైకయదేశం పాలించే రాజుగారి కూతురు కైకకు గొప్ప పరాక్రమము కలవాడు, సుగుణాల ఖని, ఆచంద్రార్కం కీర్తి గడించబోయే సుపుత్రుడు జన్మిస్తాడని దైవజ్ఞులైన జ్యోతిష్కులు చెప్పారని ఆమెని వివాహమాడుటకు రాయబారం నడిపించాడు రాజు.

ఆమె తండ్రిని ఒప్పించడానికి ఆమెకు కలిగే సంతానానికి రాజ్యాధికారం ఇస్తానని మాట కూడా ఇచ్చాడు. పుట్టింటి అరణంగా అన్నిటితోపాటు మందర అనే దాసికూడా వచ్చింది. అది కురూపే కాక కుబుద్ధి కూడా. ఎన్ని దుర్బోధలు చేసినా కైక దశరథుని మెప్పించి అత్యధిక ప్రేమను చూరగొన్నది. కాని ఆమెకూ సంతానం కలుగలేదు.



చివరికి దశరథుడు పుత్ర కామేష్ఠి అనే యాగం చేసి ఆ యజ్ఞఫలంగా దైవదత్తమై సంతాన ప్రదమైన పాయసం పొందాడు. దాన్ని సగపాలుచేసి కౌసల్యకు, ఆ మిగిలిన సగంలో రెండు భాగాలు చేసి ఒక భాగం ప్రియభార్య కైకకు మిగిలిన భాగం సుమిత్రకూ ఇచ్చాడు. పెద్ద భార్య కౌసల్యకు ముమ్ముందుగా రాముడు తరువాత కైకకు భరతుడు, సుమిత్రకు కవలపుత్రులు జన్మించారు. వారే లక్ష్మణ, శత్రుఘ్నులు. రామలక్ష్మణులు, భరతశత్రుఘ్నులు జంటగా పెరిగి గురువు వశిష్టునివద్ద విద్యలు నేర్చారు. వివరిస్తూపోతే రామాయణానికి అంతు ఉండదు. రామకథ చెప్పటం ఈ రచన ఉద్దేశ్యంకాదు.

రామాయణాన్ని మానవాళి కందించిన వాల్మీకి మహర్షి కథతో పాటు ఎన్నో అద్భుతమైన సంగతులు వివరించాడు. అవి అన్నీ చెప్పే శక్తి మానవ మాత్రుల కుండదని నా ఉద్దేశ్యం.

సరే అతి క్లుప్తంగా చెప్పుకుంటే.....

విశ్వామిత్ర మహర్షి చేసే యాగాన్ని తాటకి అనే రాక్షసి పుత్రులైన మారీచ, సుభాహులనే వాళ్ళు పాడుచేస్తుంటే ఆ యాగ సంరక్షణకు రామలక్ష్మణులు వెళ్ళి విశ్వామిత్రునిద్వారా సకల శస్త్రాస్త్రములు, అరుదైన విద్యలూ నేర్చి రాక్షసులనుండి యాగాన్ని రక్షించి తిరిగి వస్తూ మిధిలా నగరంలో జనక మహారాజువద్దనున్న శివధనస్సును చూశారు. అనన్యసాధ్యమైన ఆ విల్లుని రాముడు సంధించినప్పుడు అది ఫెళ్ళున విరిగింది. జనకుని కుమార్తె సీత వరమాలవేసి రాముని పత్ని అయింది. ఆమె చెల్లెళ్ళకు శ్రీరాముని తమ్ముళ్ళకూ కూడ పరిణయం ఒకేసారి అయింది.

పెళ్ళిలో రామయ్యమీద రుసరుసలాడి చేతనైతే తనవద్దనున్న విష్ణు చాపాన్ని ఎక్కుపెట్టమన్న పరశురాముని, వినయంగానే వింటితోపాటు ఆయన రౌద్రాన్నీ హరించాడు, హరి అయిన పరశురాముని వద్దనుంచి హరియే అయిన దశరధరాముడు వినయంగా



పరశురాముడు నిష్క్రమించడంతో పెద్దలు ఊపిరి పీల్చుకున్నారు.

వధూవరుల నాలుగు జంటలూ అయోధ్య చేరి చిలుకా గోరింకల్లా దశరధునికి ముగ్గురత్తలకూ కనువిందు జేస్తున్నారు. కాలచక్రం తిరుగుతున్నది.

భరతుడు, శతృఘ్నుడూ కొన్నాళ్ళు కైకయ మహారాజు వద్ద ఆనందంగా కాలం గడపటానికి వెళ్ళారు. ఆ సమయంలో దశరధుడు తన మంత్రులను సామంతులనూ సమావేశపరచి తనకి రాజ్యభారం వృద్ధాప్యం వల్ల తలకు మించిన బరువయిందనీ దాన్ని తన ప్రథమ పుత్రుడు శస్త్రాస్త్ర సంపన్నుడు రాజ్యతంత్రాంగ దక్షుడు అయిన శ్రీరామచంద్రునకు ఒప్పగించి విశ్రాంతి తీసుకోవాలనుందనీ చెప్పాడు. వారి అభిప్రాయం అడిగాడు. అందరూ ముక్తకంఠంతో అంగీకరించారు. వశిష్ఠుడు మరునాడే సుముహూర్తం అన్నాడు.



రాజుతగిన ఏర్పాట్లు చేయమని పురమాయించి శ్రీరామునికి లక్ష్మణునికి ఎరిగించి రాముని ఆశీర్వదించి కౌసల్యాదేవికి ఆ సంగతి ఎరుకపరచాడు. సుమిత్రకూ ఆ సంగతి తెలిసి రాణులిద్దరూ ఆనందించారు. ఈ సమాచారం కైకేయీ దాసియైన మంధర చెవిని బడింది.

పరుగు పరుగున మందర కైకేయీకి నీ కొంప మునిగిందని ఆ విషయం చేరవేసింది. మొదట కైక చాల ఆనందపడి దానికి ముత్యాలహారం బహూకరించింది. కాని విషపు బొట్టు క్షీరభాండాన్ని విషమయం చేసినట్లు కైక మనస్సులో విషం నింపిందామె.

ఒకప్పుడు దేవాసుర సంగ్రామంలో దేవతల పక్షాన యుద్ధం చేశాడు దశరథుడు. ఆయనతోపాటు కైకకూడా దశరధునికి తోడుండి ఒకసందర్భంలో రథసారధ్యం చేసి ఆయన ప్రాణాలను కాపాడింది. రాజు ఆమెను మెచ్చుకొని రెండు వరాలు కోరుకో, తప్పక తీరుస్తానన్నాడు. తనకప్పుడు అవసరం లేదనీ కావలసినప్పుడు కోరుకుంటానన్నది కైక.



ఆమెకా విషయం గుర్తుచేసింది మాయదారి మందర. ఒకవరం సాయంతో రాముణ్ణి అడవులకి పద్నాలుగేళ్ళు పంపించమనీ, రెండవ వరంగా భరతుని పట్టాభిషిక్తుని చేయించమని సలహా ఇచ్చింది. ఆమె సలహా పాటించింది కైక.

తనకోపగృహం చేరి రాజు తనకు అనునయంగా రామపట్టాభిషేకం గురించి చెబుతుంటే ముందు తనకు వరాలిమ్మని పట్టుబట్టింది. ఆనందంగా ఇస్తాను కోరుకోమన్నాడు రాజు. 'వినాశకాలే విపరీతబుద్ధిః' అన్నట్లు రాముడిమీద ఆనపెట్టి మరీ ఇస్తాను కోరుకో కోపగించ కన్నడా వృద్ధరాజు.

వరాలు విని మ్రాన్పడి పోయాడు రాజు. కావాలంటే భరతుని రాజుని చేస్తాను. రాముని తననూ విడదీయవద్దని రోదించాడు దశరధుడు. కైక మనసు కరుగలేదు. రాముని పిలిపించి తన వరాల సంగతి చెప్పింది కైక. ఉన్నపళంగా నారచీరెలు ధరించి, జటలు కట్టి వనవాసానికి బయలుదేరాడు దాశరధి. వెంట సీత, లక్ష్మణులు

అనుసరించారు అడవులకు. అతనికోసం పలవరిస్తూనే ప్రాణాలను కౌసల్యా మందిరంలో వదిలాడు రాజు.

ముందు లక్ష్మణుడు మధ్యలో సీత వెనుక శ్రీరామచంద్రుడూ అడవుల్లో పయనిస్తూ గంగాతీరం చేరారు. నిషాదరాజు గుహుడు పడవమీద వారిని గంగ దాటించాడు కాని తన పడవ ఎక్కాలంటే ముందు తన జాగ్రత్తకోసం తనచేత రామయ్య కాళ్ళు కడిగించుకోవాలని పట్టుబట్టాడు. ఎందుకంటే వెనుక ఆ రామయ్య పాదం తగిలి రాయి రమణి అయిందట అందుకనిట. ఎంత గడుసరి! రామపాదం కడిగే అదృష్టం అలా దక్కించు కున్నాడా ధన్యాత్ముడు. ఎలాగైతేనేం చిత్రకూటం చేరారు సీతారామలక్ష్మణులు.

భరత శత్రుఘ్నులను పిలిపించాలి. దశరధునికి అంత్యక్రియలు జరిపించాలి. మేలైన అశ్వములపై సమర్ధులైన అశ్వికులను పంపించి అన్నదమ్ముల్ని పిలిపించారు. ఎక్కడా అసలు విషయం పొక్కకుండా జాగ్రత్తపడ్డారు. అత్యవసరమైన రాచకార్యం అని మాత్రమే



కబురు వెళ్ళింది. ఉన్నపళంగా రావాలి. నగలు వస్త్రాలూ కైకయ మహారాజుకు వెళ్ళటం వల్ల ఎవ్వరికీ అనుమానం రాలేదు.

ఎలాగైతేనేం అయోధ్య చేరారు భరత, శత్రుఘ్నులు. వెలవెలబోతున్న అయోధ్యా నగరాన్ని చూచి ఏదో శుభకార్యాన్ని ఊహించిన అన్నదమ్ములు నివ్వెరబోయారు. అక్కడక్కడా పౌరులు తనను చూచి తటాలున నిరసనగా తలుపులు మూసి వేసుకోవడం భరతుని కించిత్ బాధించిందికూడా.

తండ్రి దశరధుడు తన భవనములో కానరాక తన తల్లి కైక భవనమున ఉండునేమో అని అక్కడకు వెళ్ళాడు భరతుడు. అమితానందంతో భరతుని చేరదీసి అతనే చక్రవర్తి కాబోతున్నాడనే వార్త చల్లగా అతని చెవిని వేసిందామె. అదేమిటి? తండ్రి హఠాత్తుగా తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడా! అట్లయిననూ జ్యేష్ఠుడు శ్రీరాముడు రాజుగావలె గానీ తనెట్లు రాజ్యార్హుడవుతాడు. తల్లిని అసలు సంగతేమిటని అడిగాడు.



తనతండ్రి తమ వివాహంనాడు కైక బిడ్డకు రాజ్యం ఇచ్చేటట్లు వివాహసందర్భంగా అల్లుడు దశరధుని నుంచి మాట తీసుకున్నాడనీ, అతనికి కాక శ్రీరామునికి రాజ్యమిద్దామని ఆలోచిస్తుంటే అది తప్పనీ, అసత్యదోషం తగులకుండా భరతుని రాజును చేయమని తాను రాజును కోరానని, ఆయన ఆ వరం ఇచ్చాడనీ, అయితే అనవసరమైన స్పర్ధలు రాకుండా జ్యేష్ఠుడైన రాముని పదునాలుగేండ్లు వనవాసం పంపమని తాను దశరధుని కోరానని లేనిచో అతని పక్షముననున్న రాజోద్యోగులు, భృత్యులు, ప్రజలచే భరతునికి ఏనాటికైనా ముప్పేననీ, పదునాలుగేండ్లలో భరతుడు రాజ్యాధినేతగా నిలద్రొక్కు కోవచ్చని చెప్పింది కైక. నిశ్చేష్టుడై వింటున్నాడు భరతుడు.

వనములలో అతను పదునాలుగేండ్లు గడిపి ఒకవేళ తిరిగి వస్తే లక్ష్మణ, శత్రుఘ్నులతో పాటు భరతుని మంత్రిగా ఉంటాడు. ఎవరికీ ఏ ఇబ్బందీ ఉండదు. తన ఆలోచనకి దశరధుడంగీకరించాడనీ, కానీ హఠాత్తుగా దిగులుతో మరణించాడనీ వశిష్టుని సలహా ప్రకారం



ఆయన భౌతిక కాయాన్ని తైలంలో ఉంచి భరతుని పిలిపించామనీ జరిగింది పీడకలలా మఱచిపోయి నిష్కంటకమైన రాజ్యాన్ని ప్రజారంజకంగా పాలించి సూర్యవంశ ప్రతిష్ఠ నిలబెట్టమనీ చెప్పింది కైక.

ఇకపై భరతుని ఆవేదన, తదనంతరం జరిగిన కథ వివరించాలంటే సామాన్యులైన నాబోటి వారివల్ల అయ్యేపనికాదు. వాల్మీకి వ్రాసిన గాధను ఎందరో మహానుభావులు ఎన్నోమార్పులు చేర్పులతో ఎన్నో విధాలుగా వ్రాశారు, వ్రాస్తున్నారు, ఇకపై వ్రాస్తారు. కానీ వాల్మీకి మహాసాగరమైతే అందరూ చిన్నాపెద్దా నదులు మాత్రమే.

వాల్మీకి రచనా పాటవాన్ని వివరించడం ఈ రచన ఉద్దేశ్యం కాదు. అంత సమర్ధతా నాకు ఆ భగవంతుడివ్వలేదు. పెద్దలు ఆస్తి సంపాదించి ఇస్తే దాన్ని జాగ్రత్తగా ఎక్కువ ఆదాయం వచ్చేట్లు వినియోగించడం, వృద్ధి చేయటం ఘనకార్యమే, పర్వాలేదు, అంటే నేను చేసేది మంచిపనే.

ఒక చిన్న ఉదాహరణతో నేటి 'విద్యార్థి' స్థితి వివరిస్తాను. ఒక అర్ధ శతాబ్ధి క్రితం మీరు చదువుతున్న పుస్తకమే పాఠ్యమైతే, ప్రశ్నలెలా ఉండేవంటే కచ్చిత్ సర్గలో శ్రీరామచంద్రుని రాజ్యపరిపాలనా దక్షత ఎలా ప్రతిబింబిస్తున్నది? ఇలా ఉండేది.

ఇప్పుడు ప్రశ్నలెలా ఉంటాయంటే

రాముని భరతుడెందుకు కలిశాడు?

ఎ) రాజ్యపాలనలో సలహా కోసం బి) తండ్రి మరణవార్త చెప్పుటకు సి) రాజ్యపాలన చేయమని అడుగుటకు డి) ఏ ఒక్కటీ కాదు.

సరి అయిన సమాధానం గుర్తించండి. దిద్దే వాడికి తేలిక, వేగంగా పనైపోతుంది. విద్యార్థికి విషయం తెలిసింది. కానీ.... కవి హృదయం అర్థంకాలేదు. కాదు కూడా.

తల్లిని ఏమీ చేయలేక 'దుర్మార్గురాలా! నేనెన్నడైనా రాజ్యం కావాలని అడిగానా? జ్యేష్ఠపుత్రుడు రాజ్యార్హుడనే



ఇంగితం కూడా లేదే నీకు. భర్తని హత్యచేసిన పాపం నీ సంతానాన్ని కూడ పీడిస్తుందని తెలియదా. కౌసల్యాదేవికి, నేను నా మొగమెలా చూపను? చీమకు కూడా అపకారం తలపెట్టని రాముడు నాకంటే మిన్నగా నిన్ను ప్రేమిస్తాడే! సీత నిన్ను అత్తకంటే మిన్నగా భావిస్తుందే, నీవు వారికి ఎంతటి ప్రత్యుపకారం చేశావు! నిన్ను ఈ క్షణం తల నరికి వేసినా పాపం రాదు. కానీ నా అన్న రామచంద్రుడు మాతృహంతకుడని నన్ను క్షమించడు. ఆ భయంతో నిన్ను క్షమిస్తున్నాను. ప్రజలకు కన్నతండ్రి వంటి రాజును దూరం చేసిన నీనేరం క్షమార్హం కాదు.

ఇప్పుడే నేను కౌసల్యాదేవికి నా నిరపరాధిత్వం చెప్పుకుని జరిగిన దారుణానికి క్షమాభిక్ష వేడెదను గాక! వశిష్ఠాది మహాత్ములను నావెంటబెట్టుకొని అడవులకు పోయి రామచంద్రుని వెదకి అతని రాజ్యం అతనికి సురక్షితంగా ఒప్పగిస్తాను. జరిగిన అనర్థానికి క్షమాభిక్ష వేడతాను అని కైక భవంతిని వదలి శోకమూర్తివలె బయటకు వచ్చాడు. అతనికి సుమంత్రుడు మొదలైన వారు



కనిపించి ఓదార్చి కాగల కార్యం చేయాలని, ముమ్ముందు దశరథ మహారాజు అంత్యక్రియలు జరుపవలెనని ఆ తరువాత ఏదైనా చేయతగునని చెప్పారు.

మహారాణి కౌసల్యకు భర్తనూ, పుత్రుని ఆపద సమయమున కోడలిని కూడ తోడు లేకుండా చేసిన తన తల్లి ఇంకా ఎలా జీవించి ఉన్నదో అతని కవగతం కాలేదు. అతను కౌసల్య భవంతిని చేరాడు. శోకదేవతకి పుట్టిల్లులా ఉన్న ఆ ఇంట్లో అడుగు పెడుతూనే అతను శోకతప్తుడైనాడు.

అప్పటికే భరతుడు పెద్దగా పెడుతున్న కేకలు విని "సుమిత్రా! భరతుడు వచ్చినట్లున్నాడు. అతను తన తల్లిని నిందించి అవమానిస్తున్నాడు. పద, నాతోరా, అతన్ని వారించి, ఇంకా, జరుగబోవు అనర్థాన్ని నివారిద్దామని బయలుదేర తీసింది కౌసల్యాదేవి.

తానే ఎదురయ్యాడు భరతుడు. కౌసల్యను చూస్తూనే అమ్మా! అని ఏడుస్తూ ఆమె పాదాలపై వ్రాలిపోయాడు. తండ్రిని పోగొట్టుకొన్నబిడ్డను చూచి ఆమెకు రాముని



చూచినట్లనిపించి బిడ్డను కౌగలించి మూర్ఛిల్లింది. కాసేపటికి తెప్పరిల్లి. **నాయనా! నీతల్లి సంకల్పం నెరవేరింది. రాజ్యానికి ఇంత చేటు తేనవసరమే లేదు. నీకు రాజ్యమిస్తానని దశరథ మహారాజంటే రాముడు ఎన్నడన్నా కాదంటాడా? పోనీ తనెన్నడైనా నాకు రాజ్యం కావాలని అడిగాడా? రాజద్రోహానికి, గురుద్రోహానికి, ప్రజా ద్రోహానికి విధించవలసిన దేశ బహిష్కరణా నేరం నాబిడ్డ ఏం చేశాడు? భర్తలేక, నా కోడలు సీత తన పుట్టింట్లో గానీ, అయోధ్యలోగాని జీవించగలదా! ఆమె నేరం సవతి అత్తను స్వంత అత్తగా ఆదరించటమేనా? దేవతలే యుద్ధంలో సహాయం చేయమని అర్థించే పరాక్రమ శాలిని దశరథ రాజేంద్రుని దూడ చనిపోయిన ఆవు శోకంతో మరణించినట్లు మరణ వేదనికి గురిచేయాల్సిన అవసరమేముంది?**

**రాబోయే తరాలలో మనగురించి ప్రజలు రాజ్యంకోసం ధర్మాన్నే భ్రష్టుపట్టించిన ఇక్ష్వాకులు అని ఎగతాళి చేయరా! ఆహా! ఆశ మనిషినేదశకు**

**తీసుకుపోతుంది! 'నాయనా! భరతా! అయినదేమో అయింది. నీవు అయోధ్యాధి నేతగా రెండు మంచి పనులు చేయాలి. మొదటిది అనాథ ప్రేతమువలె తైలంలో నిక్షిప్తుడై యున్న దశరథ చక్రవర్తికి అంతిమ సంస్కారాలు నెరవేర్చు. ఆయన పెద్ద భార్యనైన నాపై దయజూపి నన్ను నాపుత్రుడు రామచంద్రుని వద్దకు చేర్పించు. ఆపై నీ తల్లి మనోరథం నెరవేర్చు' అన్నది.**

గురిచూచి వదలిన బాణం బలంగా తగిలి బాణంతో విలవిలలాడే హరిణమైపోయాడు భరతుడు. పెద్దగా కేకపెట్టి రోదించాడు.

**తల్లీ! నాకేమీ తెలియదు. మాతామహుల ఇంట శత్రుఘ్నునితోపాటు ఉన్న నన్ను వేగిరం రమ్మని వర్తమానం వచ్చింది. ఉన్నపళంగా వచ్చిన నాకు నిర్మానుష్యంగా కనిపించింది అయోధ్య. నా తల్లి దురాలోచన నాకు తెలియదు. నేనెన్నడూ రాజ్యం కావాలని అడగలేదు. రామునిపై నాకుగల భక్తి, అనురాగం తెలిసిన**



**నీవే నన్ను నిందించడం తగునా? నేను నిరపరాధిని. నాకే పాపమూ తెలియదు.**

**ఒకవేళ నేనే ఈ దురాగతాన్నీ దుష్పథకాన్నీ రచించినట్లయితే నాకు పాపం అంటుతుంది...** అంటూ భరతుడు ఎన్నో **'ఒట్లు'** పెట్టుకున్నాడు. తను నిర్దోషిననీ, తను తన తల్లినేనాడూ రాజ్యం కావాలని అడుగలేదనీ, రామచంద్రుడే తన ప్రాణం అనీ, కన్నీటితో విన్నవించాడు. రామవనవాసానికి తాను కారకుడైతే తనకు పాపం చుట్టుకుంటుందని చెబుతూ ఎన్నో ఒట్లు పెట్టుకున్నాడు.

చదువరికి ఆశ్చర్యం కలిగించే ఆ పాపాల వివరణ అయోధ్యకాండలో వాల్మీకి మహర్షి వివరించాడు. సాధ్యమైనంత తేలికభాషలో వివరించబడిన ఇవి చదివితే, మనం దైనందిన జీవితంలో చేసే పాపాలను గమనించి అయ్యో! మనం ఎంత పాపాత్ములం అనిపించక మానదు.

అనిపిస్తే చాలదు మరి. ఇకపైన ఆ పాపాలకు దూరంగా ఉంటే మనందరికీ ఎంతో మేలు కలుగుతుంది.



'ఒట్టు! నాకు తెలియదు తల్లీ!' వ్రాసిన నా కష్టం ఫలించినట్లే భావిస్తాను.

సరే, కౌసల్యాదేవి భరతుని ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని ఓదార్చి తనూ ఊరడిల్లింది. తదనంతరం భరతుడు దశరధునికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు చేసి, శత్రుఘ్నునితోనూ ముగ్గురు తల్లులతోనూ, వశిష్టుడు, సుమంత్రుడు మొదలైన పెద్దలతోనూ, రాజప్రముఖుల తోనూ, ప్రజాప్రతినిధులతోనూ కలిసి రామునికోసం అడవులకి బయలుదేరాడు. గుహుని కలిసి భరద్వాజముని ఆశ్రమం చేరి రాముడు చిత్రకూట పర్వతం వద్ద కుటీరంలో ఉంటున్నాడని తెలిసికొని అక్కడికి బయలుదేరాడు.

భరతుడు పరివారాన్నీ తల్లులను కొంతదూరంలో ఉంచి శత్రుఘ్నునితోనూ గుహునితోనూ కలిసి రాముని వద్దకు బయలుదేరాడు. తమని తుదముట్టించడానికి భరతుడు పరివారంతో వస్తున్నాడని ఆగ్రహించిన తమ్ముడు లక్ష్మణుని ఊరడిల్లజేసి రాముడు, భరతుడు నిష్కళంకుడని



ప్రకటించాడు.

ఎట్టకేలకు భరతుడు, శ్రీరాముని కుటీరం చేరుకున్నాడు. ఒకరాచబిడ్డ ఆ విధంగా రాజ్యం వదలి అడవికి రావడం తగదని, రాముడు భరతుని దగ్గరకు తీసుకొని కుశల ప్రశ్నలు వేశాడు. రాజ్యపాలనలో ఏఏ విధులు ఎలా నిర్వహించాలో తెలియజేస్తూ ప్రశ్నల వర్షం కురిపించాడు. వాల్మీకి రామాయణంలోని ఈభాగం అయోధ్యకాండ లోని నూరవ అధ్యాయం. దీన్నే కచ్చిత్ సర్గము అంటారు.

ప్రతి ప్రశ్నా కచ్చిత్‌తో సమాప్తం అవుతుంది. 'కచ్చిత్' తో ప్రశ్నవేస్తే, తెలుగులో 'కదా' అంటే ఏ అర్థం వస్తుందో అట్లా అర్థం చేసుకోవచ్చు.

మనం తెలుగులో 'మీరంతా సుఖంగా ఉన్నారు కదా!' అంటామే అలాగన్నమాట.

ఈ కచ్చిత్ సర్గములో ఎన్నో రాజ్యపాలనా అంశములను వివరిస్తారు వాల్మీకి.

ఇది చదివితే ఎన్నో రాజ్యపాలనా వివరాలు తెలుస్తాయి. కొన్నివేల సంవత్సరాల క్రితం ఇంత పరిపాలనా దక్షత నాగరీకత ఉన్న భారతీయులు ఎంత ఉన్నతులో ఆలోచిస్తే ఒళ్ళు పులకరిస్తుంది.

ఈ కచ్చిత్ సర్గను తెలుగులో ఎంతోమంది అనువదించారు. మళ్ళీ ఇదెందుకు అనుకునేవారికి నా విన్నపం ఇదే. ఇదివరలో తెలుగులో వచ్చిన పురాణ గాథలలోని భాష నేటి తెలుగు పిల్లలకి కొంచెం ఇబ్బందిగా వుండి చదవాలంటే 'విసుగు' గా ఉంటుంది. నేను సాధ్యమైనంత తేలికైన వాడుక భాషలో వ్రాశాను. కొన్నేళ్ళక్రితం ఇట్లా వ్రాస్తే నిషిద్ధం.

ఉదాహరణకి నేటి రాముడు భరతుని 'తమ్ముడూ ఇలా చిక్కిపోయావేరా?' అంటాడు. కానీ అలా ఎవరన్నా వ్రాస్తే ఎవరూ హర్షించరు. 'సోదరా! ఇట్లు కృశించినావేమయ్యా' అని అంటేనే బాగుంటుంది. అది మన 'మైండ్‌సెట్'. అయినా మన భాష ఆ పాత్రోచితంగా ఉండాల్సిందే కదా!



కచ్చిత్ సర్గను అనువదించేటప్పుడు శ్లోకానికి ఏవృత్తం ఏ పద్యం వాడాలా అన్న ఆలోచన వచ్చినపుడు, నేను ఇదివరకెన్నడూ వాడని 'ముత్యాల సరాలు' అనే తెలుగు గేయ కవితను వాడాను. 4 పాదాలున్న ముత్యాలసరాల లో మొదటిమూడు పాదాలలో పాదానికి 14 చొప్పున మాత్రలుంటాయి.

(అక్షరం 'గురువు' అయితే 2 మాత్రలు లఘువు అయితే ఒక్క మాత్ర ఉంటుంది. ఉదాః భరతుడు 4 మాత్రలు. 'భక్తాళి' 5 మాత్రలు) నాలుగవ పాదంలో 10 నుంచి 12 మాత్రలుంటాయి. యతి ప్రాసల నియమాలేమి లేనందువల్ల తేలిక భాషలో వ్రాయవచ్చు. "తెల్లవారెను కోడి కూసెను" అంటే 14 మాత్రల మొదటి పాదం పూర్తవుతుంది.

ఈ ముత్యాల సరాలకి తాత్పర్యం అనవసరమైనా మాతృక యధాతథంగా పాఠకుని కందించటానికి ముత్యాల సరాలకి కూడా తాత్పర్యం ఇవ్వాల్సి వచ్చింది.



ఈ గేయకవిత పాడుకోవటానికి మంచి ట్యూన్ చెబుతాను. శ్రీ బాలమురళీకృష్ణగారు పాడిన "ఏమి సేతురా లింగా... ఏమి సేతురా', బాగుంటుంది.

ఇది చదవండి. ధర్మమూర్తియైన రాముని రాజ్యంలో పుట్టినందుకు గర్వపడండి. ఆనందించండి. రామచంద్రమూర్తిలా ఆదర్శంగా జీవించండి. భరతుని వంటి శీలం ఉంటే చాలని ఆ పరమాత్మను ప్రార్థించండి.

దీనిలోని సంస్కృత శ్లోకములు నాకు విశదపరచి తక్కిన వాటిలో తగు సూచనలిచ్చి ఈ పుస్తకం మీ చేతుల్లో ఉండటానికి దోహదపడిన శ్రీ డా।। బి.వి.ఎస్.ఆర్. మూర్తిగారికి సర్వదా కృతజ్ఞుడను.

నా వెబ్‌సైట్ **www.geetadeeksha.com** లో నా ఇతర రచనలు చదివి ఆనందించి నన్ను ఆశీర్వదిస్తారని ఆశిస్తాను.

**NOTE :** తెలుగులో కంటే ఇంగ్లీషులోనే బాగా అర్థమయ్యేవారికోసం కొంతభాగం ఇంగ్లీషులోకి అనువదించాను.



## ప్రార్థన

కం।। శ్రీరఘుకుల తిలకుండును
ధీరోదాత్తుండు దనుజ ధృతి నిహతుడునున్
వీరాధివీరుడున్ నృప
వారాం నిధి సోముడతడు ప్రార్థింతు మదిన్

చం।। హరువిలుద్రుంచినాడు జనకాత్మజ బెండిలి యాడినాడహో!
సరియని తండ్రిమాట విని జానకితో సహజన్ము తోడుతన్
అరిగెను కాననంబులకు ఆ రఘువీరుని సాటి లేరయా
తిరుగుచు మూడు లోకములు దివ్వటితో వెతికించి చూచియున్.

సీ॥ కాకినై సీతమ్మ కంటినీరము జూడ,

కైకనై పంపించ కానలకును.

పరశురాముండనై పంతాన నిందించ,

మారీచువలె నిన్ను మాయజేయ.

అల'కబందుని'వోలె యత్నించ నిను మ్రింగ,

వాలిలా తప్పుండి తూలనాడ.

మేఘనాధుని వోలె 'మింటి' మాయను జేయ,

దశకంఠువలె పత్ని 'తస్కరించ'

తే॥ నేను రజకుని వలె అపనింద వేయ

నిదురనైనను విడువనే నీదు పదము

ఏమి అపరాధములు నావి? ఇనకులేంద్ర!

రావె రక్షింపవే నన్ను రామచంద్ర!



మ॥ అరయన్ రావణుభ్రాతకున్ అడవిలో ఆ వాలి తోబుట్టుకున్

శరణంబిత్తువె శత్రువైన అవనిన్ సాధించి నిన్ జేరి, ఓ

వరదా! కావుము దిక్కు నీవె అనుచున్ ప్రార్థించ, శ్రీరామ నా

వెరపున్ దీర్చుము పాహి! పాహి! కనవే వీరాధి వీరాగ్రణీ!

ఆ॥ రామచంద్రుడొకడె రక్షించు మనతండ్రి

సీత మనకు తల్లి సిరుల యమ్మ

వారి భక్తులెల్ల బందుగు లాప్తులున్

మనకు ఏమి లోటు మహిని జూడ.



ఉ॥ అన్నయె తండ్రి తమ్మునికి, ఆతని భార్యయె తల్లియౌను, ఆ

మిన్నగు సంప్రదాయమును మేదిని నిల్పిన వాడెవండురా?

ఉన్నతుడాతడే భరతుడుత్తమ లబ్ధ ప్రతిష్ఠుడైన రా

మన్నకు తగ్గ సోదరుడు 'అందలమెక్కగ జేసె' పాదుకన్.

కం॥ శ్రీరామ నామమెప్పుడు

నోరారగ పలుకనట్టి నోరది తగునా?

వీరునికి తుప్పు కత్తై

ఊరక వ్రేలాడు బరువు ఓ విమల మతీ!



## అంకితం



చం॥ చని తను వాయువేగమున సద్గుణ భూషితుడైన వాయునం

దనుడట నందిగ్రామమున దగ్గము నౌదునటంచు బూను యా

వినయ సుశీలుడౌ భరతు పేరిమినాపుచు గాచినాడు యా

హనుమకు భక్తి మ్రొక్కెదను యంకితమిత్తును దీని సమ్మతిన్.

## ‘ఒట్టు’ నాకు తెలియదు తల్లీ
## అను
## భరతుని ఆక్రందన

శ్లో॥ ఏవం విలపమానాం తాం భరతః ప్రాంజలి స్తదా,
కౌసల్యాం ప్రత్యువాచేదం శోకై ర్బహుభిరావృతాం.

శ్లో॥ ఆర్యే కస్మా దజానంతం గర్హసే మా మకిల్బిషం,
విపులాం చ మమ ప్రీతిం స్థిరాం జానాసి రాఘవే.

శ్లో॥ కృతా శాస్త్రానుగా బుద్ధి ర్మా భూత్తస్య కదాచన,
సత్యసంధ స్సతాం శ్రేష్ఠో యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ ప్రేష్యం పాపీయసాం యాతు సూర్యం చ ప్రతి మేహతు,
హంతు పాదేన గాం సుప్తాం యస్యాఽఽర్యో నుమతేఽగతః

శ్లో॥ కారయిత్వా మహ త్కర్మ భర్తా భృత్య మనర్థకం,
అధర్మో యోఽస్య సోఽస్యాఽస్తు యస్యాఽఽర్యో నుమతే గతః



శ్లో॥ పరిపాలయమానస్య రాజ్ఞో భూతాని పుత్రవత్,
తతస్తం ద్రుహ్యతాం పాపం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ సంశ్రుత్య చ తపస్విభ్య స్సత్రేవై యజ్ఞదక్షిణామ్,
తాం విప్రలపతాం పాపం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ హస్త్యశ్వరథసంబాధే యుద్ధే శస్త్ర సమాకులే,
మా స్మ కార్షీత్సతాం ధర్మం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ ఉపదిష్టం సుసూక్ష్మార్థం శాస్త్రం యత్నేన ధీమతా,
సతాశయతు దుపాతాం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ మాచతం వ్యూఢబాహ్వంసం చంద్రార్క సమతేజసం,
ద్రాక్షీ ద్రాజ్యస్థ మాసీనం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ పాయసం కృసరం ఛాగం వృథా సోఽశ్నాతు నిర్ఘృణః,
గురూంశ్చా ప్యవజానాతు యస్యాఽఽర్యోఽనుమతే గతః



శ్లో॥ గాశ్చ స్పృశతు పాదేన గుర్గూ౯పరివదే త్స్వయం,
మిత్రే ద్రుహ్యేత సోఽత్యంతం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ విశ్వాసా త్కథితం కించి త్పరివాదం మిథః క్వచిత్,
వివృణోతు స దుష్టాత్మా యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ అకర్తా హ్యకృతజ్ఞశ్చ త్యక్తాత్మా నిరపత్రపః,
లోకే భవతు విద్వేష్యో యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ పుత్రదారైశ్చ భృత్యైశ్చ స్వగృహే పరివారతః,
స ఏకో మృష్టమశ్నాతు యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ అప్రాప్య సదృశా౯దారా ననపత్యః ప్రమీయతాం,
అనవాప్య క్రియాం ధర్మ్యాం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ మాఽఽత్మన స్సంతతిం ద్రాక్షీత్స్వేషు దారేషు దుఃఖిత,
ఆయు స్సమగ్ర మప్రాప్య యస్యాఽఽర్యోఽనుమతే గతః



శ్లో॥ రాజస్త్రీ బాలవృద్ధానాం వధే య త్పాప ముచ్యతే,
భృత్యత్యాగే చ య త్పాపం త త్పాపం ప్రతిపద్యతాం.

శ్లో॥ లాక్షయా మధుమాంసేన లోహేన చ విషేణ చ,
సదైవ బిభృయా ద్భృత్యా౯యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ సంగ్రామే సముపోఢే చ శత్రుపక్షభయంకరే,
పలాయమానో వధ్యేత యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ కపాలపాణిః పృథివీ మటతాం చీరసంవృతః,
భిక్షమాణో యథోన్మత్తో యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ పానే ప్రసక్తో భవతు స్త్రీ ష్వక్షేషు చ నిత్యశః,
కామక్రోధాభిభూతస్తు యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ మా స్మ ధర్మే మనో భూయా దధర్మం స నిషేవతాం,
అపాత్రవర్షీ భవతు యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ సంచితా న్యస్య వితా&తని వివిధాని సహస్రశః,
దస్యుభి ర్విప్రలుప్యంతాం యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ ఉభే సంధ్యే శయానస్య యత్ పాపం పరికల్ప్యతే
తచ్చ పాపం భవేత్తస్య యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ య దగ్ని దాయకే పాపం య త్పాపం గురుతల్పగే,
మిత్రద్రోహే చ యత్పాపం తత్పాపం ప్రతిపద్యతాం.

శ్లో॥ దేవతానాం పితౄణాం చ మాతాపిత్రో స్తథైవ చ,
మాస్మకార్షీ త్స శుశ్రూషాం యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ సతాం లోకాత్ సతాంకీర్త్యా సంజుష్టా త్కర్మణ స్తథా,
భ్రశ్యతు క్షిప్రమద్యైవ యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ అపాస్య మాతృశుశ్రూషా మనర్థే సోఽవతిష్ఠతాం,
దీర్ఘ బాహు ర్మహావక్షా యస్యాఽఽర్యోఽనుమతే గతః.



శ్లో॥ బహుపుత్రో దరిద్రశ్చ జ్వరరోగసమన్వితః
స భూయా త్సతతక్లేశీ యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ ఆశా మాశంసమానానాం దీనానా మూర్ధ్వ చక్షుషాం,
అర్థినాం వితథాం కుర్యా ద్యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ మాయయా రమతాం నిత్యం పరుషః పిశునో శుచిః,
రాజ్ఞో భీతస్త్వధర్మాత్మా యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ ఋతుస్నాతాం సతీం భార్యా మృతుకాలానురోధినీం,
అతివర్తేత దుష్టాత్మా యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ ధర్మదారా౯పరిత్యజ్య పరదారా న్నిషేవతాం,
త్యక్త ధర్మరతి ర్మూఢో యస్యాఽఽర్యోఽనుమతే గతః

శ్లో॥ విప్రలుప్తప్రజాతస్య దుష్కృతం బ్రాహ్మణస్య యత్,
తదేవ ప్రతిపద్యేత యస్యాఽఽర్యోఽనుమతే గతః.



శ్లో॥ పానీయదూషకే పాపం తథైవ విషదాయకే,
యత్తదేక స్స లభతాం యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ బ్రాహ్మణాయోద్యతాం పూజాం విహంతు కలుషేంద్రియః
బాలవత్సాం చగాం దోగ్ధు యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ తృష్ణార్తం సతి పానీయే విప్రలంభేన యోజయేత్,
లభేత తస్య త త్పాపం యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ భక్త్యా వివిదమానేషు మార్గ మాశ్రిత్య పశ్యతః,
తస్య పాపేన యుజ్యేత యస్యాఽఽర్యోఽనుమతే గతః.

శ్లో॥ విహీనాం పుతిపుత్రాభ్యాం కౌసల్యాం పార్థివాత్మజః
ఏవ మాశ్వాసయన్నేవ దుఃఖార్తో నిపపాత హ.



## ‘ఒట్టు’ నాకు తెలియదు తల్లీ

భరతుడు కౌసల్యాదేవితో తను నిర్దోషినని, రాముని వనవాసం తన తల్లి కుట్రవల్ల జరిగిందని, రాముడే తనకు దైవం అని, ఎన్నో రకములైన ఒట్లు పెట్టుకొని చెబుతున్నాడు.

వాల్మీకి రామాయణం అయోధ్యాకాండములోని 75వ సర్గములోని సంస్కృత మూలమునకు ఇంగ్లీషు అనువాదము, తెలుగు తాత్పర్యము :

1. Ability to distinguish between good and bad comes to human beings as a result of "KARMA" they did in their previous births. Mother Kousalya! if I have a desire to send Rama on Exile to "Forest" I curse myself that I will become an ignorant of "Dharma" and all the sins I

am going to narrate henceforth will be attached to me by "PARAMATMA", the God Almighty to me.

**ఏది చేయదగినదో, ఏది చేయరానిదో తెలియు బుద్ధిని కలిగి యుండకపోవుట పాప ఫలముగా సంభవించుచున్నది. రాముదరణ్యమునకు బోవుట నాకంగీకారమే అయినచో నేను ధర్మబద్ధమగు జ్ఞానము నశించిన వానినవుదును గాక! మరియు ఈ నా చెప్పబోవు పాపముల వరుస నాకు తగులు గాక!**

2. I will get the ignonimity of doing "slavery" to ruthless people, if I planned Rama's exile.

   సంస్కార హీనులకు పాపాత్ములకు దాస్యము చేయు దుర్గతి బొందిన వాని నగుదును గాక!



3. To attend the calls of Nature by humans facing sun (Surya Bhagavan) deliberately is not only uncivilized but also sinful. Because Surya Bhagavan is keeping us alive, we should pray and respect him. If I am a culprit of sending Rama to forest I will be charged with such a sin.

   సూర్య భగవానునికి ఎదురుగా నిలిచి మూత్ర విసర్జనము మల విసర్జనము జేయు పాపము నాకు కలుగు గాక!

4. When a cow is sleeping peacefully, one should let it take rest. If he kicks it unnecessarily it is a sin. Oh mother! If I have the knowledge of Rama's exile to forest, I will also incur such a sin.



విశ్రాంతి తీసుకొనుచున్న లేక నిద్రించుచున్న గోవును ఊరకనే కాలితో తన్నెడివాడు పొందు పాపము నాకు కలుగుగాక! (మనుష్యులకు ధాన్య సంపద నొసంగు ఎద్దును కాలితో తన్నుటయూ మహాపాపము)

5. A master should pay a worker suitably. If further, he extracts extra work from him, a master should pay extra money for that extra work. It is a sin to exploit workers, who are helpless. I shall incur such a sin, if I am guilty of sending Rama to Forests.

   ఒక సేవకునిచే వాని విద్యుక్త ధర్మము గాక తనకు (అత్యవసరమైన) పనిని చేయించుకొని తగిన ప్రతిఫలమీయక తప్పించుకొనువాడు పొందు పాపము నాకంటును గాక!



6. The subjects of a kingdom being ruled by an honest and a noble king, also should be faithful to him. The people who are not faithful to the king will incur sin. Mother! I shall also get it, if I am faith-less to Rama.

   ఒక రాజుయొక్క పరిపాలనలో సుఖముగానుండి అతని ధర్మ పరిపాలనకే హాని తలబెట్ట చూచిన ప్రజలు, ఏ పాపమును బొందెదరో ఆ పాపము నాకంటును గాక!

7. A king shall collect taxes from people to run the administration. However he should not squeeze people for more money to fill his coffers. He shall collect not more than one sixth of their incom. If however he collects more while not

doing extra benefit, he incurs sin I shall incur such a sin, If I planned harm to Rama.

పరిపాలించు రాజు తనకొరకు గాని తన పరిపాలనా వ్యయము కొరకు గానీ ప్రజలనుంచి 'పన్ను' రూపమున వారి ఆదాయములో ఆరవవంతు (16.66%) మాత్రమే వసూలు చేయవలెను.

(కోటీశ్వరునికి 75% బీదవానికి పన్నే లేదనే పక్షపాతము పన్ను ఎగవేతకు దారితీయునని ఆనాటి విజ్ఞుల అభిప్రాయమై ఉండవచ్చును)

తల్లీ! నా మనస్సున రామునిపై ప్రేమ లేకపోయినా రామవనవాసమే నాకు సమ్మతమైనచో అట్లు ప్రజాధనము వసూలు చేసి వారికే రక్షణా కల్పించని రాజు పొందు పాపము నేనునూ పొందెదను గాక!

8. Having performed a sacrifice (Yajna) one should pay the holy priests, who helped



him to perform sufficiently so that they get pleasure. It is a sin if one neglects to pay them. Oh Mother! let such a sin shall befall, me, if I have prior knowledge of Rama's exile.

యజ్ఞము జేయించిన ఋత్విక్కునకు వానికి తృప్తి కలుగునట్లు పారితోషకమీయవలెను. అట్లీయక ఇత్తునని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వాడు పొందు పాపము నాకు కలుగును గాక!

9. In the war-field, filled with Elephants, horses, and chariots, a brave fighter should prove his mettle and win or must die, while fighting. If for the sake of his life he runs away it is a great sin. If I am against Rama I shall incur such a sin.



ఏనుగులు, గుఱ్ఱములు రథములతో నిండిన యుద్ధభూమిని ప్రవేశించిన క్షత్రియుడు, సంకుల సమరమున జయించవలెను. లేదా పరాజితుడై మరణించవలెను. కాని ప్రాణభీతితో పారిపోరాదు. రామవనవాసమే నా అభిమతమైనచో నాకు ఆ రణ పలాయితుడైన క్షత్రియుడు పొందు పాపము సత్వరమే కలుగుగాక!

10. From a learned and noble teacher one should learn intrinsic, minute details of methods that explain how to get Moksha after death. Having done that, one should forget all worldly ways If we do not follow this, it is a sin. Oh Mother if I am against Rama I will incur such a sin.

బ్రహ్మజ్ఞానియైన గురువువద్ద పరలోక సాధన కొరకు ఎన్నియో రహస్యములను ప్రయత్న పూర్వకంగా



గ్రహించి సూక్ష్మమైన విషయములను తెలిసికొని, దానిని లోక ప్రవృత్తితో స్వార్థమునకుపయోగించు స్వార్థపరుడు పొందు పాపమునాకు తగులు గాక!

11. The strong armed Rama who has radiance of both the Sun and Moon will come back to Ayodhya and rule the subjects like a father. Mother! if I am not innocent in this episode the curse will befall me to miss the coronation ceremony of Rama

భుజబల సంపన్నుడైన శ్రీరామచంద్రుడు, సూర్య చంద్రులవంటి తేజస్సుతో అయోధ్యను పాలించుచుండగా తిలకించు సౌభాగ్యము దక్కని వ్యర్థమైన జన్మగలవాడనగుదును గాక!

12. The Vedic culture illustrates the principle that we are not living to eat but we are

eating just to live. What we are eating is due to the Gods who are organising the "Nature". We are born because of the grace of our fore-fathers. It is obligatory to repay their grace. It is our custom to feed the guest first and then only we should eat. This is our Dharma. We should offer "Payasam" (Sweet rice) to Gods, rice mixed with ghee to "Pitrus" (Forefathers), and Goat to our guests. Without doing this if any one eats for himself, it is a sin. If I am a conspirator in sending Rama to forest I will incur such a sin.

పాయసమును దేవతలకు, మేక మాంసమును అతిథులకు, నువ్వులు కలిసిన అన్నమును పితృదేవతలకు, అతిధులకు నివేదించి తినవలెను.



అట్లుగాక తన కొరకే వండుకొని రుచి మరిగి తినరాదు. అట్లు తినిన ఆ జంతువును చంపిన పాపము కూడ అంటును. రామవనవాసమే నాకంగీకారమైనచో నాకునూ అట్టి పాపము కలుగుగాక!

13. When we face elders and Teachers (Gurus) in our way, we should bow to them humbly with respect. Not doing this is a sin. If I am having  a hand in sending Rama to forest I will incur such a sin.

    గురువులు ఎదురైనపుడు మొగము చాటుచేసుకొని నమస్కరించక అవమానించువాడు పొందు పాపమును నేనునూ పొందెదను గాక!

14. The person who scolds elderly people and teachers does incur sin. If I have planned Rama's exile to the Forests I will be accused of same sin.



పెద్దలను గురువులను నిందించిన ద్రోహి పొందు పాతకము నేను పొందువాడనగుదును గాక!

15. If someone confides in us and tell his secret with full faith of keeping the secret we should never break our promise and disclose the secret to others. It is a sin to betray others like that. I shall incur the same sin if, I conspired against Rama.

    ఒకడు తప్పు చేసియో లేక అవమానింపబడియో ఆ విషయమును నమ్మి, తన మిత్రునితో చెప్పుకొనును. అట్లు విన్నవాడు తన ప్రాణము పోయిననూ ఆ విషయమును ఇతరులకు తిరిగి చెప్పరాదు (న్యాయ విచారణలో కాదు). అది నమ్మక ద్రోహమగును. అది పాపము. రామవనవాసము నా అభీష్టమైనచో నాకునూ అట్టి పాపమే కలుగు గాక!



16. We should help one who helps us in our need. If we are not capable of helping, at least we should be grateful to him. If we do not do this, it is a sin. I will be accused of similar sin if I knew Rama's excile to the forest.

    ఉపకారికి ప్రత్యుపకారము చేయుట ఉత్తమము. అట్లు చేయులేనివాడు ఆ ఉపకారమును గుర్తుంచుకొని కనీసం చేసిన వానికి కృతజ్ఞుడై యుండవలెను. అట్లు చేయనిచో మహా పాపము కలుగును. రామునికి నేను అపకారినైన, నాకునూ అట్టి పాపము కలుగుగాక!

17. If someone is socially boycotted by elders for being characterless, he should feel ashamed and bear the punishment, and should attempt to mend his ways. If one does not do like that but behaves

rudely it is a sin. I will be such a sinner if I am not innocent of this injustice to Rama.

ఎవరైనా శీలవంతుడు కాదని సంఘ భహిష్కరణ చేయబడినప్పుడు అతను సిగ్గుపడి దానిని శిక్షగా స్వీకరించవలెను. ఆపైన తన నడవడిని మార్చుకొనవలెను. అట్లు చేయక అతనింకా దుర్మార్గుడైనచో పాపియగును. రామునియెడల నేను అపరాధినైనచో నాకునూ అట్టి పాపము కలుగు గాక.

18. One should feed his wife, children and servents first and then eat. Especially if eatables are tasty sweets and special items one should not eat all for himself like a glutton. It is sin if we do so. Oh Mother! Such a sin would engulf me if I conspired against Rama.



తన గృహమున గల భార్య, పుత్రులు, పనివాండ్రూ మొదలైన వారికి రుచి చూపక తానొక్కడే తృప్తిగా తిని సుఖించు వానికే పాపము దొరకునో నాకు రామునిపై ద్రోహ చింతయున్నచో అట్టి పాపమే కలుగుగాక.

19. Having got the birth of a human being one should adhere to "Dharma". Certain dharmas he can perform only along with his wife. Those who are in "Deva Lokas" (the word of Gods will accept our service only if one does with his wife and children) I shall get the same sin of a person who refuses to follow this Dharma if I am dishonest to Rama.

పురుష జన్మమునెత్తినవాడు వివాహము చేసికొని సంతానవంతుడై భార్యతో కలిసి ధర్మాచరణము



చేయుచూ దేవతలకు ప్రీతి పాత్రమగు కర్మల నాచరించవలెను. అట్లు చేయని వాడు ఏ పాపమును పొందునో నేనునూ అట్టి పాపమునే పొందుదును గాక!

20. One should not spend his life like a bachelor eating only to maintain body as an animal does. He should live according to dharma. Excepting some great souls that are born to teach and spread dharma, all others should marry and beget children to make "Pitrus" get salvation. Those who do not marry to get children will incur sin. I shall incur similar sin if I am not faithful to Rama.

బ్రహ్మచారిగా ఉండి వివాహ మాడక శరీర పోషణకే జీవించు సోమరులు పశుపక్ష్యాదుల వలె



జీవించుదురు. అది ధర్మ విరుద్ధము పాపము. (జన్మాంతర సంస్కారమున సన్యాస దీక్ష స్వీకరించుట, ధర్మ దీక్షలో జీవించుట ఏ కొందరికో తగినదే. వారు నిత్యదైవానుష్టానమున జీవింతురు. వారికీ ఈ బ్రహ్మచారి సోమరులకూ పోలికలేదు). నాకు రామవనవాసము సమ్మతమైనచో అదే పాపము కలుగుగాక!

21. Some people get married but die without begetting children. Even then they will be getting a hell called "Pum". This is also a result of karma only. If I am dishonest to Rama I will get the same sin.

కొందరు వివాహము చేసికొని, కూడ సంతానము లేకనే మరణింతురు. వారు 'పుం' అను నరకమును పొందుదురు. రామ వనవాసము నా ఆలోచనే అయినచో నాకు అట్టి నరకము ప్రాప్తించు గాక!

22. It is a sin to kill kings, women, children and old people. I shall be accused of similar sin if I conspired against Rama.

రాజును, స్త్రీలను, బాలురను, వృద్ధులను చంపుట ఘోర పాపము. రాముని కపకారియైనచో నాకు అట్టి పాపము తగులు గాక!

23. If we employ servants and remove them from service without any reason before their term ended, just because we have to pay salary, it is a crime. This crime will be worse than killing and I will incur similar sin.

సేవకులను నియమించుకొని వారిని పోషించగలిగిన స్థితిలో యుండికూడ వారు సక్రమముగా పని చేయుచున్నప్పటికీ పోషింపక నిష్కారణముగ మధ్యలో వదిలి వేయువాడు ఏ పాపము పొందునో నాకు కూడ అట్టి పాపము ప్రాప్తించుగాక!



24. It is not a crime to beg on roads if there is no other way. But there are certain things we are not supposed to sell, like Liquor, Meat, Metal, Poison. If we feed our families by selling such things it is sin. Oh mother! I will also be accused for that sin if I thought of harming Rama.

కుటుంబ పోషణకు ఏదో వ్యాపారము చేసికొనుట న్యాయమే. కాని మనుష్యులు ఏది పడితే అది అమ్మి ధనము సంపాదించరాదు. ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉన్ననూ లక్క, మద్యము, మాంసము, లోహము, విషము మున్నగునవి అమ్మరాదు. నిషిద్ధము, పాపము. అట్టివానికే పాపము తగులునో నాకూ అదే పాపము కలుగు గాక!

25. If a man is born as kshatriya and is engaged in War, either he should kill his enemy in a dual fight or get killed. But



he shuold not run away for life. It is a great sin to flee from war. I will also be accused of such a sin if I conspired against Rama.

ఒక క్షత్రియుడు మృత్యు భయముచే రణరంగమునుండి పారిపోయినచో ఏ పాపమును పొందునో రామాపరాధము నా ఆలోచన అయినచో నాకు కూడ అదే పాపము సంభవించును గాక!

26. If Rama has gone to forest with my consent I shall become a Mad person who wears torn cloths and begs over streets with a skull in one hand and spend time with agony.

శ్రీరామవనవాసమే నా పథకమైనచో, నేను పిచ్చివాడనై పీలికలైన వస్త్రములు కట్టి చేతిలో కపాలము ధరించి బిచ్చమెత్తుచు ఏడ్చుచూ వీధులలో తిరిగెదను గాక!



27. If Rama had gone to forest on my order I would become a drunkerd who is a slave to bad habits. I shall become a womaniser and a wager who lives on betting.

రాముడు అరణ్యములకేగుట నాకు సమ్మతమైనచో, కామక్రోధాదులకు లొంగిన త్రాగుబోతునగుదును గాక! స్త్రీవ్యసనమునకు బానిస నగుదును గాక! ద్యూతవ్యసనమున నశింతును గాక!

28. If Rama had been to forest with my permission I shall be relinquishing the path of virtue (Dharma). I shall continue to live betraying of Virtue.

రామవనవాసమే నాకు సమ్మతమైనచో ధర్మమును వీడిన వాని నగుదును గాక! అధర్మ వర్తనుడనగుదును గాక!

29. If I had knowledge of Rama's exile to forest I would become a worthless person and a person who is uncharitable.

రాముని కపకారము చేయు ఆలోచన నాకున్నచో అయోగ్యులకు దానము అధికముగా చేసినవాడు పొందు పాపముననుభవింతును గాక!

30. If I am not innocent, whatever wealth I earned shall be robbed. If I permitted Rama to go to forest, I shall get the sin which a person who sleeps both in day and night times gets.

రామ వనవాసము నాకానందదాయకమైనచో ఉభయ సంధ్యలలో నిద్రించు వాడే పాపమును బొందునో అదే పాపమును నేనూ పొందెదను గాక! నేను నిలువ వుంచుకొన్నవి దొంగలు దోచుకొని పోదురు గాక!



31. If I had any hand in sending Rama to forest I shall get the sin of burning an in habited house.

అమ్మా! రామ వనవాసమే నా దురాలోచనయైనచో, ఒక ఇంటికి నిప్పుపెట్టినవాడు పొందు పాపము నాకు తగులుకొను గాక!

32. If I am dishonest to Rama, I shall be accounted with a sin of seducing the wife of my teacher (Guru).

నేను రాముని పట్ల ద్రోహినయితే, గురుపత్నితో రమించినవాడు పొందునట్టి ఘోర పాపము నేననుభవింతును గాక!

33. If I am a sinner to Rama I shall get the sin of being dishonest to close and sincere friend.

ఆప్తమిత్రునకు ద్రోహము జేయువాడు పొందు పాపము నేనూ పొందెదను గాక!



34. If I am not faithful to Rama I shall get the sin of not serving humbly both my parents and Gods.

తల్లికి, తండ్రికి, దేవతలకు భక్తితో శుశ్రూష చేయని పాపి అనుభవించు పాపము నాకు ప్రాప్తించుగాక!

35. If I had the evil design of sending Rama to forest in my Mind, I shall be unable to do deeds stipulated by elders and hence shall be disqualified to go to worlds meant for holy and pious people.

రామచంద్రుని వనవాసము నాకు ఆమోదమైనచో పెద్దలు ప్రశంసించి, ఆచరించు సత్కర్మలు చేయజాలని వాడనై సత్పురుషులు పొందు లోకములకు ఇప్పుడే దూరమై భ్రష్టుడనగుదును గాక!



36. It is the duty of a son to serve both his parents. However it is obligatory for the son to serve his mother who gave him birth. Even if she is an unchaste woman she shall be respected and worshipped by her son. If he does not do this, he will be a sinner. If my love to Rama is not sincere, I shall also become one such sinner.

తల్లిదండ్రులిద్దరూ సంతానమునకు కారణమైనప్పటికీ ఋణమునకు సంబంధించినంతవరకు నవమాసములు మోసి జన్మనిచ్చి, స్తన్యమిచ్చి పెంచిన తల్లి ఋణము తేలికగా తీరునది కాదు. అది తిరిగి ఆమెకు సేవజేయుట మూలముననే తీరును. ఆమె లోకము దృష్టిలో పతితురాలైననూ పుత్రుడు ఆమెను గౌరవించి సేవించవలెను.

శ్రీరాముని యెడల నాకు ద్రోహచింతన ఉన్నచో మాతృద్రోహి పొందు పాపమును, నేను అనుభవింతును గాక!

37. If I have a part played in sending Rama to forest I shall suffer giving birth to too many children. I shall suffer from poverty, fevers and illness and spend life with unrest and misery.

రామునిపై నాకు దురాలోచన యున్నచో, అధిక సంతాన పీడితుడనై దరిద్రుడనై జ్వరములచేతను రోగములచేతను పీడింపబడుచూ పలు క్లేశములను అనుభవింతును గాక!

38. When some one has enough money to give in charity and also power to donate to needy and the needy go to him expecting generous alms the rich must



help the poor who stretch their hands before them. If they fail to do so it is a sin. Oh mother I shall incur get such a sin if I planned to send Rama to forest.

ఇతను ధనవంతుడు నాకు సహాయము చేసి రక్షించగలడని ఆశతో తల ఎత్తియాచించు యాచకులను దీనులను దురుసుగా తిరస్కరించి కోరిక తీర్పనివాడు పొందు పాపము నన్నంటునుగాక!

39. If I am having a desire to harm Rama, I shall be a sinner who with his wicked deeds and words does unjustice and harm to subjects of the state in the name of king and will be enjoying my sinful deeds.



రాముని వనవాసమే నాకంగీకారమైనచో, ఎల్లప్పుడూ కఠినముగా మాట్లాడువాడు, చాడీలు చెప్పువాడూ, అపవిత్రుడూ, రాజ శాసనమును తప్పించుకొని తిరుగు మోసగాడూ పొందు పాపమును నేనూ పొందెదను గాక!

40. If one has physical ability to give pleasure of intercourse he shall do such justice to his wife. He should not cause her unhappiness either by cruel behaviour or unjust behaviour. If I had planned to harm Rama I shall get a sin of such unjust person.

ఋతు స్నాత అయిన భార్య కోరగా ఆమెను సుఖ పెట్టక, దుష్టుడై అతిక్రమించి, ప్రవర్తించు భర్త పొందు ఘోర పాపముననుభవింతును గాక!



41. Any person who does not follow moral code of conduct or a person who is an idiot will leave his wife and keeps illegal relationship with other women and seduces them, he is amassing a great sin. If I have done such a sin to Rama Oh Mother! I will also incur such a sin.

ధర్మమునందు ఆసక్తిలేనివాడనై, మూర్ఖుడనై ధర్మపత్నిని విడిచి కులటలతో రమించు పాపి పొందు పాపములన్నియూ నన్ను తగులును గాక!

42. If a Brahmin does not have children and dies without doing any thing to redeem his debt to Devas, Pitrus (Father and forefathers), fellow human beings and Sages he will surely incur sin. If I am dishonest to Rama I shall also be guilty of such a sin.

తన తదనంతరము దేవ ఋణము, పితృ ఋణము, మనుష్య ఋణము, ఋషి ఋణము తీర్చుటకు బ్రాహ్మణులు సంతతి నాశింతురు. పాపము చేసిన వారికి కొన్ని దురాచారములు చేసిన వారికి సంతానముండదు. పై లోకములలో వేదన ననుభవింతురు. నేనే రామద్రోహినైనచో నాకు కూడా ఆ పాపములు తగులు గాక!

43. If anybody mixes poison in drinking water or in water ponds meant to supply water to human beings or animals he will incur a terrible sin. Mother! I shall also be guilty of such a sin. If I conspired against Rama to send him to forest.

మంచినీటి చెరువులలోనూ, బావులలోనూ విషము కలుపు దుర్మార్గులు పొందు పాపము నన్నంటును గాక!



44. If some one has decided to honour and worship a brahmin another person should not dissuade him from doing so only because of Jealousy. It is a sin to behave like that. If I am not an honest brother to Rama, I will also incur such a sin. I shall be a slave to the game of dice and spend life like a sinner.

పూజ చేయుటకు బ్రాహ్మణుని కుదుర్చుకొనగా, అసూయా ద్వేషములతో ఆ బ్రాహ్మణుని ఏదో విధమున పూజ చేయరాదని నిర్బంధించి, వారి పూజనాపించిన వానికి కలుగు పాపము నాకు కలుగు గాక!

45. When a cow has a new born calf the cows milk is primarily meant for the calf. One should let it drink first till satisfied and then only he can take some milk for



his personal use. If one does the reverse and let the calf starve it is a sin. I will incur such a sin if I am dishonest to Rama.

క్రొత్తగ జన్మించిన దూడకు పాలు మిగిలించక గోవు పాలను పూర్తిగా పిండుకొను పాపాత్ముని పాపము నన్నంటును గాక!

46. If we have enough water for our use, we should not refuse drinking water for the needy rudely. If somebody asks water to drink we should oblige them. Not to do so is a sin. If I planned to harm Rama I shall have the same sin.

ఇంటిలో పుష్కలముగా నీరు ఉండికూడ దాహమని అడిగిన వానికి లేదని విసుగుకొని పంపించివేయువాడు పొందు పాపమును నేను పొందెదను గాక!



47. If two people are argueing, then for getting favour of one of them either out of love or out of obligation, if some one tries to let his favourite win the case, it is a sin. Oh Mother! I am innocent and do not know any event that took place in Ayodya I will get such a sin if I am telling a lie.

ఇద్దరు వాద ప్రతివాదములు చేసుకొనుచుండగా ఒకని యందు ప్రేమజూపి వాని పక్షమున చేరివాడు వాదములో నెగ్గుటకు ఉపాయుములు సూచించువాడు పొందు పాపమునకు గురియై నేనూ ఆ పాపము ననుభవింతును గాక!....

తల్లీ! కౌసల్యాదేవీ! కైకకు జన్మించుట తప్ప నేను ఏ పాపమునూ ఎరుంగను. నాకు ఏమియూ తెలియదు. ఒట్టు! అమ్మా! నేను నిర్దోషిని. ఒకవేళ నా పాప చింతనతో పథకమును రచించి నీ పుత్రుడు, నా ఆరాధ్య దైవమూ

అయిన శ్రీరామచంద్రమూర్తికి అపకారము చేసి అడవుల పాలుజేసి ఉంటే నేను పైన జెప్పిన పాపములన్నిటికి ఆ పరాత్పరుడు విధించు శిక్షలన్నీ నేను అనుభవింతును గాక!

Note :

**Bharata's Anguish**

This is an English translation of a Part of chapter 75 of "Ayodhya Kanda" in Vaalmiki Ramayanam.

Bharata was pricked by Kowsalya's words asking him to rule Ayodhya to fulfill the dream of his mother "Kaika" but not to forget the upright noble values of his father. She pleads him with tears to send her to Rama, so that she can die peacefully with the memories of Dasaradha, her husband.



At that point Bharata breaks down and cries like a child. She also cries and consoles him. Bharata pleads his innocense to her and takes a series of "Oaths" claiming that he reguards Rama only as Ruler and if Rama does not yield to his prayers to rule Ayodhya he will end his life.

It makes a very interesting narration of how many types of sins are there. Obviously every one of us will find himself or herself to be guilty of one sin or the other.

This is for your information only.



## ౨. శ్రీరామచంద్రుని కుశల ప్రశ్నలు (ముత్యాల సరాలు)

**శతతమస్సర్గః**

శ్లో॥ జటిలం చీరవసనం ప్రాఞ్జలిం పతితం భువి,
దదర్శ రామో దుర్దర్శం యుగాన్తే భాస్కరం యథా.

1. **నారచీరెలు, జటా జూటము,**
**ప్రళయ సూర్యునివంటి రూపము**
**నేలబడి వివశమున మ్రొక్కిన**
**భరతుజూచెను రాముడు.**

తా॥ నార చీరెలు ధరించి, జటాధారియై, ప్రళయకాల మార్తాండునివలె చూడశక్యముకాని భరతుడు నేలపైబడి రాముని పాదాక్రాంతుడై అంజలి ఘటించెను.



శ్లో॥ కథంచి దభివిజ్ఞాయ వివర్ణవదనం కృశమ్,
భ్రాతరం భరతం రామః పరిజగ్రాహ బాహునా.

2. **వన్నెవాడినదాయె వదనము**
**శల్యమాయె కృశించి దేహము**
**గుర్తుపట్టెను కొంతతడవున**
**కౌగిలించెను రాముడు**

తా॥ అప్పుడు రామచంద్రుడు, పేలవమైన ముఖముతో మిక్కిలి కృశించిన భరతుని కాసేపటికి గుర్తించి బిగియబట్టి లేవనెత్తెను.

శ్లో॥ ఆఘ్రాయరామ స్తంమూర్ధ్ని పరిష్వజ్య చ రాఘవః,
అఙ్కే భరత మారోప పర్యపృచ్ఛ త్సమాహితః.

**3. శిరసు మూర్కొని అడిగె తమ్ముని**
**నీదు జనకులు నిన్ను పంపరు**
**బ్రతికి వుంటే వనికి, ఆయన**
**కుశలమేనా నాయనా?**

తా॥ రఘువంశజుడైన రాముడు, భరతుని ఆలింగనం చేసుకొని శిరస్సు నాఘ్రాణించి ఆ తమ్ముని తన తొడపై కూర్చోబెట్టుకొని ఇలా అడిగాడు.

శ్లో॥ క్వను తేఽభూ త్పితా తాత! యదరణ్యంత్వ మాగతః,
నహిత్వం జీవత స్తస్య వన మాగన్తు మర్హసి.

**4. తండ్రి ఆనతి లేక అడవికి**
**రా తగదు నీ విచటి కీ విధి**
**యౌవరాజ్యపు హద్దు మరచుట**
**పాడి కాదుర తమ్ముడా!**



తా॥ నాయనా! అరణ్యమున కెందుకు వచ్చావు? నీ తండ్రి దశరథ మహారాజు ఎచ్చటనున్నాడు. ఆయన ఉండగా నువ్వు ఈ అడవికి రాతగదు కదా!

శ్లో॥ చిరస్య బత పశ్యామి దూరా ద్భరత మాగతమ్,
దుష్ప్రతీక మరణ్యేఽస్మిన్ కిం తాత! వన మాగతః.

**5. తాతగారి గృహంబునుంటివి**
**రూపురేఖలు మారిపోయెను**
**బాగు కాదిటు కాననమునకు**
**వచ్చినావు నాయనా!**

తా॥ చాలాకాలం మీ తాతగారి 'కేకయ నగరం' లో దూరంగా ఉండి వచ్చావేమో నిన్ను వెంటనే గుర్తు పట్టలేకపోయాను. నిన్ను చూచి చాలా ఆనందంగా ఉన్నది. నాయనా! హఠాత్తుగా ఈ అడవికెందుకు వచ్చావు?



శ్లో॥ కచ్చిద్ధారయతే తాత! రాజా యత్త్వ మిహాఽగతః,
కచ్చిన్న దీన స్సహసా రాజా లోకాన్తరం గతః.

**6. రాజు సేమంబేన భరతా!**
**పరితపించుచు మృతిని జెందెన**
**సౌమ్యుడవు మంత్రాంగ మెరుగవు**
**నష్టపోతివి నాయనా!**

తా॥ నాయనా! దశరథ చక్రవర్తి సజీవుడై యుండగా నిన్ను ఇక్కడకు రానీయడే! ఎట్లా వచ్చావు? ఆయన ఇప్పుడు జీవించియే ఉన్నాడు కదా!

శ్లో॥ కచ్చిత్సౌమ్య! న తే రాజ్యం భ్రష్టంబాలస్య శాశ్వతమ్,
కచ్చిచ్ఛుశ్రూషసే తాత! పితరం సత్యవిక్రయమ్.

**7. సత్యవాక్పరిపాలకుండును**
**వయసు మళ్ళినవాడు దశరథ**
**రాజు శుశ్రూషలను మరచుట,**
**వనికి వచ్చుట న్యాయమా?**



తా॥ కోసలాధీశుడు దశరథమహారాజు సజీవుడు కాదా ఏమి? సౌమ్యుడైన భరతా! చిన్నతనం వల్ల చేతగాక శాశ్వతమైన నీరాజ్యం పోగొట్టుకొన్నావా ఏమి? నాయనా! సత్యము, పరాక్రమములచే శోభిల్లు దశరథ చక్రవర్తికి మంచి శుశ్రూష చేయుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిద్దశరథో రాజా కుశలీ సత్యసఙ్గరః,
రాజసూయాశ్వమేధానా మాహర్తా ధర్మనిశ్చయః.

**8. ఎన్నియో యజ్ఞములజేసెను**
**రాజసూయము లెల్ల జేసెను**
**పరమధార్మికులైన నరపతి**
**దశరథునకున్ సేమమా?**

తా॥ సత్యవ్రతుడును, ఎన్నో అశ్వమేధ, రాజసూయాది గొప్ప యాగములు నిర్వహించిన వాడునూ పరమ ధార్మికుడునూ అయిన దశరథ రాజేంద్రుడు సేమమే కదా!

శ్లో॥ సకచ్చి ద్బ్రహ్మణోవిద్వాన్ధర్మనిత్యో మహాద్యుతిః,
ఇక్ష్వాకూణా ముపాధ్యాయో యథావత్తాత! పూజ్యతే.

**9. బ్రహ్మవేత్తయు పండితుండును**
**బ్రహ్మతేజము కలుగు గురువులు**
**ముని వశిష్ఠుల గారవంబున**
**కొలుచుచుంటివిగా సదా?**

తా॥ నాయనా! పండితుడు, బ్రహ్మవేత్తా, పరమధార్మికుడు, గొప్ప బ్రహ్మవర్చస్సుకలవాడునూ, ఇక్ష్వాకుల కులగురువును, అయిన వశిష్ఠమహార్షిని ఇదివరకులా పూజిస్తున్నావు కదా!

శ్లో॥ సా తాత కచ్చి త్కౌసల్యా సుమిత్రాచ ప్రజావతీ,
సుఖినీ కచ్చి దార్యా సా దేవీ నన్దతి కైకయీ.



**10. దుఃఖమతి కౌసల్య కుశలమ?**
**సేమమా మాతా సుమిత్రకు?**
**పూజ్యురాలౌ రాణి కైకకు**
**ముదములబ్బెన నాయనా!**

తా॥ నాయనా! దుఃఖితమతియైన కౌసల్యాదేవి క్షేమమా? ఇద్దరు సత్పుత్రులను గన్న సుమిత్రాదేవి కుశలమేనా? పూజ్యురాలైన రాణికైకేయి సంతోషముగా నున్నదా?

శ్లో॥ కచ్చి ద్వినయసమ్పన్నః కులపుత్రో బహుశ్రుతః,
అనసూయ రనుద్రష్టా సత్కృత స్తే పురోహితః.

**11. ఈసులేని వశిష్ఠ సూనుడు**
**వినయుడున్ సత్కుల ప్రసూతియు**
**నీ పురోహితుడౌ సుయజ్ఞుడు**
**పూజలందుచు నుండెనా?**



తా॥ వినయము కలవాడును, సత్కుల సంజాతుడును, విద్యావంతుడును, అసూయ నెరుగనివాడును, వశిష్టుడాదేశించు విహితములను వివరించగల, నీ పురోహితుడును, వశిష్టుని కుమారుడును అయిన 'సుయజ్ఞని' పూజించుచున్నావు కదా!

శ్లో॥ కచ్చి దగ్నిషు తే యుక్తో విధిజ్ఞో మతిమా నృజు,
హుతం చ హోష్యమాణం చ కాలే వేదయతే సదా.

**12. సుమతియున్, నిష్కపటి, శాస్త్రియు**
**అగ్నిహోత్రియు ఆ సుయజ్ఞుడు**
**సకాలంబున తగిన హోమము**
**నీవు కర్తగ నెరపునా?**

తా॥ శాస్త్రము బాగుగా తెలిసిన సుమతియును, నిష్కపటియును, అగ్నిహోత్రములను బాగుగా నిర్వహించు వాడును, నీ పురోహితుడును అయిన



సుయజ్ఞుడు నీచే తగు సమయములలో తగు హోమములను నీచే నిర్వర్తించు చున్నాడు కదా!

శ్లో॥ కచ్చిద్దేవా న్పితౄన్మాతౄర్గురూ న్పితృసమానపి,
వృద్ధాంశ్చతాత! వైద్యాంశ్చ బ్రాహ్మణాంశ్చాభిమన్యసే.

**13. సురుల, పితరుల, తల్లిదండ్రుల**
**జ్ఞాతులన్, వృద్ధులన్, గురువుల**
**పండితుల, బ్రాహ్మణుల భక్తిన్**
**పూజసేయుచు నుంటివా?**

తా॥ నాయనా! నీవు దేవతలను, తండ్రిని, తల్లులను తండ్రితో సమానమైన వారినీ, జ్ఞాతులను, వయోవృద్ధులను, పండితులను, బ్రాహ్మణులను పూజించుచున్నావు కదా!

శ్లో॥ ఇష్వస్త్రవరసమ్పన్న మర్థశాస్త్రవిశారదమ్,
సుధన్వాన ముపాధ్యాయం కచ్చిత్త్వం తాత! మన్యసే.

**14. దివ్య శస్త్రాస్త్రములు గల్గిన**
**నీతి శాస్త్రపు నిధి సుధన్వుడు**
**ధనుర్వేదోద్ధరుని బాగుగ**
**సత్కరింపుచు నుంటివా?**

తా॥ నాయనా! దివ్య శస్త్రాస్త్రములు గలవాడును, నీతి శాస్త్ర కోవిదుడును, ధనుర్వేదాచార్యుడును, అగు సుధన్వుడు చక్కగా బహుకరించబడుచున్నాడు కదా!

శ్లో॥ కచ్చిదాత్మసమా శ్శూరా శ్రుతవన్తోజితేన్ద్రియాః,
కులీనా శ్చేఙ్గితజ్ఞాశ్చ కృతాస్తే తాత! మన్త్రిణః.

**15. నీకు సరివిద్వత్తు, శౌర్యము**
**కులము గుణములు గల జితేంద్రులు**
**మోముజూచి మనంబు నెరిగెడి**
**వారి, సచివుల జేస్తివా?**



తా॥ నీతో సమానమైన వారును, శౌర్యవంతులును, విద్యావంతులును, జితేంద్రియులును, సత్కుల సంజాతులును, వదనం చూస్తూ నే హృదయం గ్రహించగల ప్రజ్ఞాశాలురను నీ మంత్రులను చేసుకొంటివి కదా!

శ్లో॥ మన్త్రో విజయమూలం హి రాజ్ఞాం భవతి రాఘవ!
సుసంవృతో మన్త్రధరై రమాత్యై శ్శాస్త్రకోవిదైః.

**16. నీతిశాస్త్ర దురంధరుల్ అగు**
**మంత్రులతో మంత్రాంగమెప్పుడు**
**గోప్యముగ జేయుటే భరతా!**
**జయము రాజుల కిచ్చును.**

తా॥ భరతా! నీతిశాస్త్ర కోవిదులును, ఆలోచనలను మనస్సులోనే దాచగల సమర్థులును అయిన మంత్రులతో అతి రహస్య సమాలోచనలు రాజులకు మేలు జేయును, జయము నిచ్చును.



శ్లో॥ కచ్చిన్నిద్రావశంనైషీః కచ్చిత్కాలే ప్రబుధ్యసే,
కచ్చిచ్చాపరరాత్రేషు చిన్తయస్యర్థనైపుణమ్.

**17. లోబడవుగా నిదుర మత్తుకు**
**మేలుకొందువ తగిన వేళకు**
**ఒంటిగా నిశిరాత్రి నెప్పుడు**
**కార్యముల్ చేయవు గదా!**

తా॥ నీవు నిద్రకు లొంగవు కదా! సరియైన కాలముననే మేలుకొనుచున్నావు కదా! అర్ధరాత్రులలో రాచకార్యము లాలోచించుటలేదు కదా!

శ్లో॥ కచ్చిన్మన్త్రయసే నైకఃకచ్చిన్న బహుభిస్సహ,
కచ్చిత్తేమన్త్రితో మన్త్రో రాష్ట్రం న పరిధావతి.

**18. ఒంటివై యోచించుచుందువ?**
**పెక్కుమందితో చింతింతువ?**
**నీదు మంత్రాంగంబునంతా**
**పరులు ఎరుగుట జరుగునా?**



తా॥ రాజ్యపాలనా మంత్రాంగం నీవొక్కనివే చేయుటలేదు కదా! అలాగని చాలామందికి నీ మంత్రాంగం ఎఱుక పఱచుటలేదు కదా! అతిగోప్యమైన నీ పథకములు బట్ట బయలు చేయుట లేదుకదా!

శ్లో॥ కచ్చిదర్థం వినిశ్చిత్య లఘుమూలం మహోదయమ్,
క్షిప్రమారభసే కర్తుంన దీర్ఘయసి రాఘవ!.

**19. స్వల్ప యత్నము తోడ ఘనమౌ**
**ఫలమునిచ్చే పనుల బూనుచు**
**జాగు చేయక మొదలు బెట్టుచు**
**జరుపుచుంటివిగా సదా?**

తా॥ భరతా! అతితక్కువ శ్రమతో సాధ్యమై, అధిక ఫలమునిచ్చే కార్యము చేయ సంకల్పించినప్పుడు దానిని వెంటనే ప్రారంభించుచుంటివి కదా! జాగు చేయవు కదా!

శ్లో॥ కచ్చిత్తు సుకృతా న్యేవ కృతరూపాణి వా పునః,
విదుస్తే సర్వకార్యాణి నకర్తవ్యాని పార్థివాః.

**20. నీ సఫలయత్నముల మాత్రమె**
**ఎఱుక పరచుచు నమ్మకంబున**
**నీదు సామంతులకు అన్యము**
**తెలియ పరచక నుందువా?**

తా॥ నీ సామంత రాజులకు చక్కటి ఫలితములిచ్చుచున్న నీ ఆలోచనలు ఎఱుక పరతువుగాని, నీవు చేయుబోవు పనులయొక్క వివరములన్నీ విపులీకరించుట లేదుకదా!

శ్లో॥ కచ్చిన్న తర్కై ర్యుక్త్యా వా యేచాప్యపరికీర్తితాః,
త్వయా వా తవ వామాత్యై ర్బుద్ధ్యతే తాత! మన్త్రితమ్.



**21. మీదు మంత్రాంగంబు, నూహలు**
**యుక్తులన్యులు ఎటులనైనను**
**తెలియ జాలరు గదా! భరతా!**
**ఎంత మాత్రము నెప్పుడున్**

తా॥ నాయనా! నీవు నీ మంత్రులు కలిసిగాని విడివిడిగా గాని చేయు మంత్రాంగమును ఇతరులు ఊహించియో, యుక్తిచేతనో ఇంగితము చేతనో అణుమాత్రమైనా తెలియకున్నారు కదా!

శ్లో॥ కచ్చిత్సహస్రా న్మూర్ఖాణా మేక మిచ్ఛసి పణ్డితమ్,
పణ్డితో హ్యర్థకృచ్ఛ్రేషు కుర్యాన్ని శ్రేయసంమహత్.

**22. మూర్ఖులన్ వేయైన వీడుము**
**ఒక్క పండితుడైన జాలును**
**మంచి యోచన నిచ్చి గాచును**
**సంకటంబున సాయమై.**



తా॥ కష్టకాలమున పండితుల సలహా గట్టెక్కిస్తుంది. నీవు వేయిమంది మూఢులను త్యజించవచ్చు గాని ఒక్క పండితుడినైనా అండలో ఉంచుకొనుచున్నావు కదా!

శ్లో॥ సహస్రాణ్యపి మూర్ఖాణాం యద్యుపాస్తే మహీపతిః,
అథవా ప్యయుతాన్యేవనాస్తితేషు సహాయతా.

**23. వేయి వేలకు మించియున్నను**
**వేయి లక్షలకెక్కువైనను**
**మూర్ఖులెందరు తోడు యున్నను**
**మేలు కలుగదు నాయనా!**

తా॥ రాజు తన ఆశ్రమంలో మూర్ఖులను వేనవేలుగా నైనా, అంతకు పదివేలరెట్లుగానైనా పోషించిననూ వారి వలన ఏమాత్రమూ లాభముండదు.



శ్లో॥ ఏకోఽప్యమాత్యో మేధావీ శూరో దక్షో విచక్షణః,
రాజానం రాజమాత్రం వాప్రాపయే న్మహతీం శ్రియమ్.

**24. సుమతి, శూరుడు, కడు సమర్థుడు**
**పండితుండౌ మంత్రియొక్కడు**
**రాజునకు రాజ్యమునకైనా**
**గొప్ప ఐశ్వర్యంబిడున్**

తా॥ బుద్ధిశాలీ, శూరుడూ, యుక్తిపరుడూ, పండితడూ అయిన మంత్రి ఒక్కడు నీకు అండగా ఉన్నాచాలు. అతడే రాజునకు గాని రాచకార్యములు నెరపుచున్న వానికి గాని గొప్ప లాభము చేకూర్చును.

శ్లో॥ కచ్చిన్ముఖ్యా మహత్స్వేవ మధ్యమేషు చమధ్యమాః,
జఘన్యాశ్చ జఘన్యేషు భృత్యాఃకర్మసు యోజితాః.

**25. మంచి భృత్యుల మంచి పనులకు**
**మధ్యముల మధ్యమపు పనులకు**
**అధములన్ అధమంపు పనులకు**
**బెట్టుచుంటివ నాయనా?**

తా॥ శ్రేష్ఠులైన పనివారలను శ్రేష్ఠమైన పనులకు, మధ్యస్థమగు పనివారలను మధ్యస్థమగు పనులకు అధములైన పనివారలను అధమములైన పనులకు బాధ్యులను చేయవలెను. నీవు అట్లు చేయుచున్నావు కదా!

శ్లో॥ అమాత్యానుపధాతీతా న్పితృపైతామహాం ఛుచీఁ,
శ్రేష్ఠాం ఛ్రేష్ఠేషు కచ్చిత్త్వం నియోజయసి కర్మసు.

**26. తండ్రి తాతలనుండి కొలువున**
**నమ్మకంబుగ నున్న మంత్రుల**
**ఎంచి ఘనమౌ పనుల కెల్లను**
**బెట్టినావా తమ్ముడా?**



తా॥ చక్కగా పరీక్షింపబడిన వారిని, వంశపారంపర్యముగా పనిచేయుచున్న వారినీ, ఉత్తములను, శుద్ధాంతఃకరణముగల వారినే మంత్రులుగా చేసికొని నీవు గొప్పవైన కార్యములకు నియోగించుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిన్నోగ్రేణ దణ్డేన భృశ ముద్వేజిత ప్రజమ్,
రాష్ట్రం తవానుజానన్తి మన్త్రిణః కైకయీసుత!.

**27. కఠిన శిక్షల జనుల కొసగుచు**
**రాజ్యమున బీడించు తడవున**
**నీదు మంత్రులు నిన్ను భరతా!**
**ఆపు ధైర్యము కొందురా?**

తా॥ ఓ కైకేయీ నందనా! ప్రజలకు దారుణమైన శిక్షలను విధించుచు రాజ్యమును నష్టపరచునప్పుడు, నిన్ను నీ మంత్రులు వారింతురు కదా!



శ్లో॥ కచ్చిత్త్వాం నావజానన్తి యాజకాః పతితం యథా,
ఉగ్రప్రతిగ్రహీతారం కామయాన మివ స్త్రియః.

**28. చెడ్డదానపు ద్రవ్యములతో**
**యజ్ఞమును చేసే దురాత్ముని**
**యాజకులు నిందింతురయ్యా!**
**తగదు ఆ పని తమ్ముడా!**

**బలముచే గ్రహియించు వానిని**
**స్త్రీలు తిడుదురు, ప్రజలు కూడా**
**అధిక పన్నులు వేయు ప్రభువును**
**నింద జేతురు నాయనా!**

తా॥ గ్రహింపరాని దానములు గ్రహించి యాగము జేయ దలచిన పతితుని యజ్ఞము నిర్వహించువారు నిందించునట్లునూ, బలాత్కారమున పొందు కాముకుని స్త్రీలు దూషించినట్లునూ, ప్రజలు



అధికముగ పన్నులు వేసి కోశాగారమును నింపుకొనజూచు ఏలికను నిందింతురు. నీవట్లు చేయుట లేదు కదా!

శ్లో॥ ఉపాయకుశలం వైద్యం భృత్యసందూషణే రతమ్,
శూర మైశ్వర్యకామం చ యోనహన్తి స వధ్యతే.

**29. సామ, దానములాది కిటుకుల**
**దిట్ట, చతురుడు రాజనీతిన్**
**నీ విధేయులపైన నిందలు**
**వేయువాడే శత్రువౌ**

**లేనిపోనీ నెపము లేయుచు**
**నీదు భృత్యుల వెడలగొట్టెడి**
**వాని జంపుము సత్వరముగా**
**లేక చత్తువు వానిచే.**

తా॥ చతుర్విధ ఉపాయములను బాగుగా నేర్చిన వాడునూ, రాజనీతి చతురుడును, నీకు నమ్మకమైన సేవకులను ఏదో నెపంతో తొలగించుచున్నవాడును, సాహసియును, అధికమైన అధికార దాహం కలవాడునూ, అయిన పురుషుని, రాజు అయినవాడు తక్షణమే వధించి తీరవలెను. అట్లు జేయనిచో వాడే రాజును అంతము చేయును. అట్టి పురుషుడు నీవద్దలేడు కదా!

శ్లో॥ కచ్చి ద్ధృష్టశ్చ శూర శ్చమతిమా౯ ధృతిమా ఇ్ఛుచిః,
కులీన శ్చానురక్తశ్చ దక్షస్సేనాపతిః కృతః.

**30. పెక్కు సత్కారములు బొందిన**
**శూరుడున్ వ్యవహార దక్షుడు**
**వ్యూహరచనా వేత్త, ధీరుడు**
**నీదు సేనకుపతి కదా?**



**ఆపదల గడు ధైర్యవంతుడు**
**సత్కులజుడున్ నిష్కపటియును**
**కార్యదక్షుడు, నిన్ను మెచ్చెడి**
**వాడె నీ సేనాపతా?**

తా॥ నీనుండి ఎన్నో సత్కారములను పొంది సంతుష్టుడైన వాడునూ, వ్యవహార దక్షుడునూ, శౌర్యవంతుడునూ, సమయమునకు తగిన వ్యూహమును పన్నగల దిట్టయునూ, ఆపత్సమయమున మంచి తెగువ కలవాడునూ, ప్రభు కార్యమున కపటము నెరుగని వాడునూ, సత్కుల సంజాతుడునూ, నీయందు గాఢానురాగ బద్ధుడునూ, రాచకార్యంబుల గడు సమర్థుడునూ అయిన వానిని నీ సైన్యాధిపతిగా నియమించితివి కదా!

శ్లో॥ బలవన్తశ్చ కచ్చిత్తే ముఖ్యా యుద్ధవిశారదాః,
దృష్టాపదానా విక్రాన్తా స్త్వయా సత్కృత్యమానితాః.



**31. యుద్ధ నిపుణులు బలిమి వంతులు**
**పేరుగాంచిన వీరవర్యులు**
**శూరులౌ నీ యోధులందరి**
**గారవింతువుగా సదా**

తా॥ మహాబలశాలురును, యుద్ధమున సమర్థులునూ, ఎన్నో పర్యాయములు రణరంగమున విజయలక్ష్మిని వరించి కీర్తిబొందిన వారునూ, శూరులునూ అయిన ముఖ్యులను, వీరులను బాగుగా ప్రత్యేకముగా అభినందించి, సన్మానించుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిద్బలస్య భక్తంచ వేతనం చ యథోచితమ్,
సమ్ప్రాప్తకాలం దాతవ్యం దదాసిన విలమ్బసే.

**32. సైనికులకున్ ఈయవలసిన**
**బత్తెములు సందళములన్నియు**
**యోగ్యతల బట్టియే ఇత్తువ**
**జాగు సేయక తమ్ముడా!**



తా॥ సేవకులకు ఈయవలసిన బత్తెములు, సందళములు(allowances), వారి యోగ్యతలను బట్టి సకాలముననే చెల్లింతువు కదా!

శ్లో॥ కాలాతిక్రమణా చ్చైవ భక్తవేతనయోర్భృతాః,
భర్తుః కుప్యన్తిదుష్యన్తి సోఽ నర్థ స్సుమహా౯స్మృతః.

**33. రాజు భటులకు నిచ్చు బత్తెమె**
**జీవనాధారంబు వారికి**
**జాగుసేసిన కోపగింతురు**
**కీడు సేతురు ప్రభువుకున్**

తా॥ సరియైన సమయమున జీతబత్తెము లందని భటులు వాటినే జీవనాధారముగా గలవారవుటచే రాజుపై కోపించి కీడు తలపెట్టెదరు. అది రాజునకు మిక్కిలి చెఱుపు జేయును.

శ్లో॥ కచ్చిత్సర్వే నురక్తాస్త్వాం కులపుత్రాః ప్రధానతః,
కచ్చి త్ప్రాణాం స్తవార్థేషు సన్త్యజన్తి సమాహితాః.

**34. ముఖ్యులౌ క్షత్రియులునెల్లరు**
**మనః పూర్తిగా నీకు వశులై**
**ప్రాణమైన ఈయగలిగిన**
**భక్తి నీపై నుంతురా?**

తా॥ ప్రధానమైన క్షత్రియులందరూ నీయందు మిక్కిలి అనురాగము కలవారై యున్నారు కదా! వారు మనస్ఫూర్తిగా నీకొరకు ప్రాణమైననూ త్యజించుటకు సంసిద్ధులు కదా!

శ్లో॥ కచ్చి జ్జానపదో విద్వాన్దక్షిణః ప్రతిభానవాన్,
యథో క్తవాదీ దూత స్తే కృతో భరత! పణ్డిత



**35 పరుల యోచన తెలియువాడును**
**నీదు రాజ్యమునందు బుట్టిన**
**వాడునూ కడు సమర్థుండును**
**భరత! నీకదనుండెనా?**

తా॥ భరతా! నీదేశమునందే జన్మించినవాడునూ, పరుల ఆలోచనలను అభిప్రాయములను అంచనా వేయగలిగినవాడునూ, సమర్థుడునూ, క్రొత్త ఆలోచనల నర్థము చేసుకొనగల బుద్ధిశాలియునూ, తనకిచ్చిన సందేశమును యథాతథముగా తిరిగి అందించగలవాడును, యుక్తాయుక్త వివేకము గలవాడునూ అయిన పురుషుని నీవు నీదూతగా జేసికొంటివి కదా!

శ్లో॥ కచ్చి దష్టాదశాన్యేషు స్వపక్షే దశపఞ్చ చ,
త్రిభిస్త్రిభి రవిజ్ఞాతై ర్వేత్సి తీర్థాని చారకైః.



**36. పదియునెనిమిది శాఖలుండగ**
**శాఖకున్ మూడేసి చారులు**
**గుప్తమౌ విషయములు తెలుపగ**
**స్వయముగా పాలింతువా?**

**మంత్రులన్ యువరాజులన్ నీ**
**పురోహితులను మూడు శాఖలు**
**చూచుకోవలె నీకు నీవే**
**చారులొద్దుర తమ్ముడా!**

**పదియునైదౌ శాఖలందున**
**శాఖకున్ మూడేసి చారులు**
**ఒకరిపై ఒకరుండి నీకున్**
**విషయముల నెరిగింతురా.**

**రాజధానిన్ రాజ్యమందున**
**పొరుగు రాజ్యములందు చారులు**
**ముగ్గురేసియున్న మేలుర**
**పాలనమునకు భరతుడా!**



**గమనిక : శాఖల వివరములు సంస్కృత శ్లోకములలో లేనందువలన ఈ 'ముత్యాల సరాల' లో చెప్పలేదు. కాని, 36వ శ్లోకమునకు తాత్పర్యములో ఆ శాఖల పట్టిక ఇవ్వబడినది.**

తా॥ మంత్రులు, పురోహితులు, యువరాజులు, సేనాధిపతులు, ద్వారపాలకులు, జ్ఞాతులు, కారాగారాధికారులు, కోశాధికారులు, కార్య నిర్వాహకులు, న్యాయమూర్తులు (జడ్జీలు), సేనానాయకులు, నగరాధ్యక్షులు, చిల్లర పనులు చేయువారు, సభాధికారులు, ధర్మాధికారులు, దండనాయకులు, దుర్గపాలకులు, సామంత రాజులు అను పదునెనిమిది విభాగములలో ఒక్కొక్కదానికి ప్రతినిధులను రాజ్యము వెలుపల ఒకరికొకరు తెలియకుండా అనేక రకములైన అధికారులు రాజ్యపాలనలో రాజుకు సహాయము చేయుచుందురు. శత్రు రాజులు వీరిలో కొందరిని

ఏదో విధముగా లొంగదీసుకుని తమ చెప్పుచేతలలో ఉంచుకొని రాజుకు కీడు చేస్తారు. సమర్థుడైన రాజు ఒక్కొక్క శాఖకు ముగ్గురు చొప్పున ప్రత్యేక గూఢచారులను నియమించాలి. వారిచేత రహస్యముగా ఆ పదినెంది రకములైన శాఖలలోను జరుగుచున్న విషయములనెరుంగు చున్నావు కదా! నీ రాజ్యములోపల స్వంత పర్యవేక్షణలో ఉన్న ప్రధానమంత్రి, ప్రధాన పురోహితుడు, ప్రధాన యువరాజులను నీవే స్వయముగా చూచుకొన వలెను. తక్కిన పదిహేను శాఖలను, ఒక్కొక్క దానికి ప్రత్యేక చారులను ముగ్గురు చొప్పున నియోగించి వారందరినీ స్వయముగా చూచుకొనుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిద్వి స్తానహితా న్ప్రతియాతాంశ్చ సర్వదా,
దుర్బలా ననవజ్ఞాయ వర్తసే రిపు సూదన!.



**37. ఓడినీచే, పారిపోయిన**
**శత్రుమూకలు తిరిగి వచ్చిన**
**దుర్బలుల్ యని ప్రమత్తుడవై**
**లక్ష్యపెట్టక నుందువా?**

తా॥ శత్రువులను నిర్జింతు భరతా! నీచేత తఱుమగొట్ట బడిన నీ శత్రువులు కొంతకాలమునకు తిరిగి నీ రాజ్యమున ప్రవేశించిన వారినలక్ష్యము చేయక వారిని ఒక కంట కనిపెట్టుచునే యుందువు కదా!

శ్లో॥ కచ్చిన్న లోకాయతికా న్బ్రాహ్మణాం స్తాత! సేవసే,
అనర్థకుశలా హ్యేతే బాలాః పణ్డితమానినః.

**38. నాస్తికుండౌ విప్రుగొల్వకు**
**పండితుడనని అహంకారై**
**చెడును జెప్పును అధర్మంబున**
**పెక్కనర్ధములిచ్చును.**



తా॥ నాయనా! నాస్తికులైన బ్రాహ్మణులను సేవింపుదువు గదా! వీరు కేవలము అజ్ఞానులు మాత్రమే కాదు, తమకు ఏమియు తెలియక పోయిననూ తామే పండితులమని గర్వించువారు. పెక్కు దుర్బోధలు చేయుటచే వారు ధర్మచ్యుతి జరిపి ఎన్నో అనర్ధములు గల్పింతురు.

శ్లో॥ ధర్మశాస్త్రేషు ముఖ్యేషు విద్యమానేషు దుర్బుధాః,
బుద్ధి మాన్వీక్షికీం ప్రాప్య నిరర్థం ప్రవదన్తితే.

**39. దుర్మతులు నాస్తికులు సతతము**
**ధర్మశాస్త్ర విరుద్ధ చర్చల**
**శుష్క తర్కము జూపు మాటలు**
**చెబుదురయ్యా! తమ్ముడా!**

తా॥ నాస్తికులును, దుర్మతులును అయిన కొందరు ధర్మ శాస్త్రములకు కుతర్కము జోడించి శుష్కవాదము



జేసి నిష్ప్రయోజనమైన మాటలు చెప్పుదురు. సజ్జనాదరణీయముగాని బోధలు జేతురు.

శ్లో॥ వీరైరధ్యుషితాం పూర్వమస్మాకం తాత! పూర్వకైః,
సత్యనామాం దృఢద్వారాం హస్త్యశ్వరథసంకులామ్.

**40. గొప్ప శూరులు ఇక్ష్వాకులు**
**ఏలినట్టిది అయోధ్యాపురి**
**సార్ధకంబౌ పేరు గలిగిన**
**దాని పాలింతువు గదా!**

శ్లో॥ బ్రాహ్మణైః క్షత్రియై ర్వైశ్యై స్స్వకర్మనిరతైస్సదా,
జితేన్ద్రియైర్మహోత్సాహై ర్వృతామార్యైస్సహస్రశః.

**41. చతుర్విధముల సేనకలదియు**
**చతుర్వర్ణపు ప్రజలు కలదియు**
**పలురకంబుల భవనముల్ గల**
**పురి అయోధ్యర తమ్ముడా!**

శ్లో॥ ప్రాసాదైర్వివిధాకారైర్వృతాం వైద్యజనాకులామ్,
కచ్చిత్సుముదితాం స్ఫీతా మయోధ్యాం పరిరక్షసి.

**42. పండితులు ఆ నగర వాసులు**
**సంతృప్తులు సంతుష్టులు**
**సంపదల్ సద్వర్తనముగల**
**అయోధ్యాప్రజ కుశలమా?**

(40,41,42 శ్లోకములకు)

తా॥ నాయనా! మహా పరాక్రమవంతులైన మన పూర్వీకులచే పరిపాలింపబడినదియు, సార్థక నామము అయోధ్య యైనదియు, వెలుపల లోపల గూడ దృఢమైన ద్వారములు కలదియు, ఏనుగులు గుఱ్ఱములు సమృద్ధిగా నున్నదియు, నిర్దేశింపబడిన అనుష్ఠానములను జేయు జితేంద్రియులును, ఔత్సాహికులును, పూజ్యులును అయిన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులెందరో నివసించు నట్టిదియు,



సంతుష్టి జెందిన వివిధ తెగలకు జెందిన ప్రజలు కలదియు, రకరకములైన ఆకారములతో నొప్పు పెక్కు రాజభవనములు గలదియు, పండితులైన నాగరికులచే నిండి యున్నదియు, అన్ని రకములైన సంపదలు కలదియునైన అయోధ్యా నగరమును బాగుగా పరిపాలించుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిచ్చిత్యశతై ర్జుష్ట స్సునివిష్ట జనాకులః,
దేవస్థానైః ప్రసాభిశ్చ తటాకై శ్చోపశోభితః.

**43. సుప్రతిష్ఠులు, సంతుష్టులు**
**అయిన స్త్రీ పురుషులతొ నిండిన**
**సస్యశ్యామలదేశమందున**
**గోగణంబులు సేమమా?**

శ్లో॥ ప్రహృష్టనరనారీక స్సమాజోత్సవశోభితః,
సుకృష్టసీమా పశుమాన్హింసాభిః పరివర్జితః.



**44. ఖనిజముల్ బంగారు గనులతొ**
**రత్నరాసుల సమృద్ధంబై**
**చల్లగా ఇక్ష్వాకులేలిన**
**రాజ్యమంతయు సేమమా?**

శ్లో॥ అదేవ మాతృకో రమ్యశ్శ్వాపదైః పరివర్జితః,
పరిత్యక్తోభయై స్సర్వైః ఖనిజి శ్చోపశోభితః.

**45. క్రూరమృగములు చొరబడనిది**
**చోరులన్ హింసయు నెరుంగని**
**పాపరహితంబైన దేశము**
**కడు సురక్షితమే కదా?**

శ్లో॥ వివర్జితో నరైః పాపై ర్మమ పూర్వైస్సురక్షితః,
కచ్చిజ్జనపద స్స్ఫీతః సుఖం వసతి రాఘవ!.



**46. కృషియు, గోరక్షణము నెరపెడి**
**వైశ్యులున్ అనుకూలురే ప్రజ**
**సౌఖ్యముండును, వర్తకంబున్**
**వృద్ధిచెందింతువు గదా!**

(43, 44, 45, 46 శ్లోకములకు)

తా॥ భరతా! పెక్కు అశ్వమేధాది యాగములు జేయబడిన చిహ్నములున్న చాల స్థలములు గలదియు, కీర్తివంతులైన ప్రజలచే నిండినదియు, దేవాలయములు తటాకములచే శోభిల్లునదియు, సంతుష్టులైన స్త్రీపురుషులు గలదియు, పెక్కు ఉత్సవములు జరుపు సమాజము కలదియు, చక్కగా దున్నబడిన పొలములు గలదియు, గోవృషభాది పశు సంపద కలదియు, హింస అనుమాట పొడచూపనిదియు, నదులు పారుదల జేత సస్యశ్యామలమైనదియు, క్రూరమృగములు లేని జనపదములు గలదియు, దొంగలు దోపిడీ దారుల

పీడలేనిదియు, అమూల్యమైన రత్న, సువర్ణ, రజితాది ఖని సుసంపన్నమూ, పాపజన రహితంబును, మన పూర్వీకులచే సురక్షితంబును అయిన దేశమంతయూ సమృద్ధంబుగా సుభిక్షంబుగా నున్నది కదా?

శ్లో॥ కచ్చిత్తేదయితా స్సర్వే కృషిగోరక్షజీవినః,
వార్తాయాం సంశ్రిత స్తాత! లోకో హి సుఖ మేధతే.

**47. కృషియు గోరక్షణము నెరపెడి**
**వైశ్యులున్ అనుకూలురై ప్రజ**
**సౌఖ్యముందును వర్తకంబును**
**వృద్ధిజెందింతువు గదా?**

తా॥ నాయనా! వ్యవసాయము, గోసంరక్షణ బాధ్యతలను చేపట్టెడి వైశ్యులు నీకు సుముఖులుగానున్నారు కదా! వారు నీకు అనుకూలురై వ్యాపారము చేసినచో నీ ప్రజలు సుఖింతురు.



శ్లో॥ తేషాం గుప్తిపరీహారైః కచ్చి త్తే భరణం కృతమ్,
రక్ష్యా హి రాజ్ఞా ధర్మేణ సర్వేవిషయ వాసినః.

**48. వైశ్యులందరి అభీష్టంబులు**
**దీర్చి ఇక్కట్లెల్ల బాపిన**
**ప్రజల రక్షించెదరు వారలు**
**ధర్మవర్తన వెలయురా.**

తా॥ నీవు వారి అభీష్టముల దీర్చుచు వారి ఆపదలను నివారించి వారికి సౌఖ్యము కలిగింతువు కదా! రాజు ధర్మవర్తనుడై తన దేశమునందలి వాణిజ్యమును ప్రోత్సహించి వ్యాపారులను రక్షించవలెను.

శ్లో॥ కచ్చిత్ స్త్రియస్సాన్త్వయసి కచ్చిత్తాశ్చ సురక్షితాః,
కచ్చిన్నశ్రద్ధ ధాస్యాసాం కచ్చిద్గుహ్యం న భాషసే.



**49. నీదు అంతఃపురపు స్త్రీలకు**
**పర పురుష సంపర్కముండక**
**గాతువా? నమ్మవుగ చెప్పుచు**
**రహస్యంబులు వారికిన్**

తా॥ నీవు అంతఃపుర స్త్రీలను మంచి మాటలచే సంతోషపెట్టుచుంటివి కదా! వారలకు పర పురుషులతో సంభాషణలు జరుగకుండ కట్టు దిట్టము చేసి తగు రక్షణ కల్పించుచున్నావు కదా! వారి మాటలు నమ్ముట గానీ, వారికి రహస్యములు జెప్పుట గానీ సేయవు కదా!

శ్లో॥ కచ్చిన్నాగవనం గుప్తం కచ్చిత్తే సంతి ధేనుకాః,
కచ్చిన్న గణికాశ్వానాం కుఞ్జరాణాం చ తృప్యసి.

**50. చక్కగా రక్షించు చుంటివ**
**ఏనుగుల ఉత్పత్తి నెలవులు**
**అడవి ఏన్గుల వశీకరణకు**
**ఆడ ఏనుగులున్నవా?**



**ఆడ ఏన్గుల ఏన్గు గుంపుల**
**మఱియు వేగము కలుగు హయముల**
**సంగ్రహించుట లోన తృప్తిని**
**పొందకుందువుగా భళా!**

తా॥ ఏనుగుల ఉత్పత్తి స్థానము అరణ్యములను బాగుగా రక్షించుకొనుచున్నావు కదా! ఏనుగులను వశీకరణము చేసికొనగల ఆడ ఏనుగులను పోషింతువు కదా! ఏనుగులను గుర్రములను సమీకరించుటలో తృప్తిజెందవు గదా!

శ్లో॥ కచ్చి ద్దర్శయసే నిత్యం మనుష్యాణాం విభూషితమ్,
ఉత్థాయోత్థాయ పూర్వాహ్ణే రాజపుత్ర! మహాపథే.

**51. అనుదినంబును ఉషోదయమున**
**నీవలంకృతుడవై ప్రజలకు**
**దర్శనంబు నొసంగెదవుగా**
**రాకుమారా భరతుడా?**

తా॥ రాకుమారుడవైన భరతా! నీవు ప్రతిదినమూ ప్రాతః కాలమున లేచి అలంకృతుడవై నీ రాజ్యసభలో నీ ప్రజలకు దర్శనమొసంగుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిన్న సర్వే కర్మాన్తాః ప్రత్యక్షా స్తేఽవిశఙ్కయా,
సర్వే వా పునరుత్సృష్టా మధ్యమేవాత్ర కారణమ్.

**52 కలిసి తిరిగిన లోకువౌదువు**
**కలియకుంటే తప్పు తగదది,**
**అరుదుగా పనివాండ్ర గలిసిన**
**భయముతో నుండేరురా.**

తా॥ పనివాండ్రు నీవు కనుపించగానే భయపడుచున్నారు కదా! నీకు కార్యభంగమగునని వారికి నీ దర్శనము తిరస్కరించరాదు. అలాగునని వారికి అతి చనువు నిచ్చి అడిగినదే తడవుగా వారితో మెలగరాదు. కావున నీపని వారికి అప్పుడప్పుడు నీదర్శన మొసంగుచూ ఆ సమయమున నీవు వారి వాడివే అనునట్లుండవలెను. అట్లు చేయుచుంటివి కదా!



శ్లో॥ కచ్చి త్సర్వాణి దుర్గాణి ధనధాన్యాయుధోదకైః,
యన్త్రైశ్చ పరిపూర్ణాని తథా శిల్పిధనుర్ధరైః.

**53. ధాన్య, ధన, జలములన్ మెండౌ**
**ఆయుధాలతో యంత్రములతో**
**వాటి శిల్పులు, ధనుర్ధరులతో**
**కోటలన్నియు నిండెనా?**

తా॥ నీ కోటలన్నియు ధన ధాన్యములతోనూ, ఆయుధములతోనూ, జలవనరులతోనూ పుష్కలముగానున్నవి కదా! రకరకములైన యంత్రములతో సంపూర్ణంబులై ఆయా శిల్పులచేత (సాంకేతిక నిపుణులు), ధనుర్ధారులచేత నిండియున్నవి కదా!

శ్లో॥ ఆయ స్తే విపులః కచ్చి త్కచ్చి దల్పతరో వ్యయః
అపాత్రేషు న తే కచ్చి త్కో శో గచ్ఛతి రాఘవ!.



**54. నట, విటుల, గాయకుల మూకకు**
**అధిక ధన వ్యయముండకూడదు**
**వచ్చుబడి ఎక్కుడైయుండెన?**
**సెలవు మితమై యున్నదా?**

తా॥ భరతా! నీ ఏలుబడిలో ప్రభుత్వ రాబడి పుష్కలముగా నున్నది కదా! నీ ప్రభుత్వమున ఎక్కువ సెలవులు గానీ అతి తక్కువ సెలవులు గానీ అమలు జేయవు కదా! నట, విట, గాయకులు మొదలగు దుష్ట సాంగత్యమునకు ఎక్కువ ధనమును వ్యయ పరుచవు కదా!

శ్లో॥ దేవతార్థే చ పిత్రర్థే బ్రాహ్మణాభ్యాగతేషు చ,
యోధేషు మిత్రవర్గేషు కచ్చిద్గచ్ఛతి తే వ్యయః.

**55. దేవతలు, పితృదేవతలకు**
**అతిథులకు బ్రాహ్మణులకున్ నీ**
**మిత్రులకు యోధులకు బాగుగ**
**సెలవు వినియోగింతువా?**



తా॥ నీ విరామ సమయమంతయూ దేవతలు, పితృ దేవతలు, బ్రాహ్మణులు, అతిథులు, యోధులు, సన్మిత్రులు వంటి వారి కొరకే చక్కగా వినియోగింతువు కదా!

శ్లో॥ కచ్చిదార్యో విశుద్ధాత్మా క్షారిత శ్చోరకర్మణా,
అపృష్ట శ్శాస్త్రకుశలై ర్నలోభా ద్వధ్యతే శుచిః.

**56. పుణ్యాత్ముల పూజ్యపురుషుల**
**దొంగనేరము మోపి నీకడ**
**తెచ్చినన్ లంచంబు మెక్కుచు**
**వారి వధియుంపవు గదా?**

తా॥ పరిశుద్ధమైన హృదయంతో త్రికరణశుద్ధిగా నిర్మలుడైన పూజ్యుని, లేని దొంగతనం మోపి నీ వద్దకు తీసికొనివస్తే వానిని పండితులచే ప్రశ్నింపజేసి, పరిశోధించి శిక్షించవలెను.

లంచమునకు ఆశపడి అన్యాయముగా
వధించరాదు. నీవు అట్లు చేయవు కదా!

శ్లో॥ గృహీత శ్చైవ పృష్ట శ్చ కాలే దృష్ట స్సకారణః,
కచ్చిన్న ముచ్యతే చోరో ధనలోభా న్నరర్షభ!.

**57. దొంగ ద్రవ్యముతోటి దొరికిన**
**నేరముల్ ఋజువైన గానీ**
**లంచగొండై వాని భరతా!**
**విడిచి బుచ్చవుగా సభన్?**

తా॥ పురుష శ్రేష్ఠుడవైన భరతా! దొంగతనము చేసి పారిపోయినవాడు ఆ దొంగిలించిన సొమ్ముతో పట్టుబడినప్పుడు పండితులచే పరిశోధింప జేసి నిశ్చయించుకొనక వాని వద్ద నుండి లంచము దీసికొని విడిచి బుచ్చవు గదా!



శ్లో॥ వ్యసనే కచ్చి దాఢ్యస్య దుర్గతస్య చ రాఘవ!,
అర్థం విరాగాః పశ్యన్తి తవామాత్యా బహుశ్రుతాః.

**58. సుమతులగు నీ మంత్రులందరు**
**ధనికులన్ ధనహీనులందరి**
**ధనాశకు లోబడక భరతా!**
**ఒకే తీరున జూతురా?**

తా॥ భరతా! బుద్ధిమంతులగు నీ మంత్రులు, ధనికులకు పేదలకు మధ్య వివాదము వచ్చినప్పుడు ఆ వ్యవహారమును నిష్పక్షపాతముగా ధనాశ విడచి పరిష్కరింతురు కదా!

శ్లో॥ యాని మిథ్యాభిశస్తానాం పత న్త్యస్రాణి రాఘవ
తాని పుత్రాన్పశూన్ఘ్నన్తి ప్రీత్యర్థ మనుశాసతః.



**59. చక్కగా నువు విచారించక**
**తప్పు నేరము మోపి బడుగుల**
**శిక్షించిన వారి కన్నుల**
**నీరు నిన్ దహియించును.**

**ఇచ్చ వచ్చిన రీతి శిక్షలు**
**వేయు రాజుకు సుతులు బ్రతుకరు**
**సంపదల్ నశియించి పోవును**
**సావధానము భరతుడా!**

తా॥ భరతా! తప్పు నేరము మోపి ఒక నిర్దోషిని చక్కగా విచారించక రాజు దండించిన యెడల ఆ అభాగ్యుడు బాధతో కన్నీరు గార్చును. అట్లు అలక్ష్యముగా దండించి తన చిత్తమువచ్చినట్లు నడచుకొను రాజుయొక్క పుత్రులును, పశువులు, సిరి సంపదలు నశించిపోవును.



శ్లో॥ కచ్చి ద్వృద్ధాంశ్చ బాలాంశ్చ వైద్యముఖ్యాంశ్చ రాఘవ
దానేన మనసా వాచా త్రిభిరేతై ర్బుభూషసే.

**60. పండితులకు ధనంబు మణులును**
**బాలలకు సద్బోధనంబును**
**వృద్ధులకు స్నేహంబు జూపుచు**
**నీ వశంబున నుంతువా?**

తా॥ భరతా! వృద్ధులకు, బాలురకు, పండితులకు మంచి మాటలు మాట్లాడుట, స్నేహము జూపుట ధనరత్నాదుల నొసంగుట వంటి ఉపాయములతో వశీకరించుకొనుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిద్గురూంశ్చ వృద్ధాంశ్చ తాపసాన్దేవతాతిథీన్,
చైత్యాంశ్చ సర్వా న్సిద్ధార్థా న్బ్రాహ్మణాంశ్చ సమస్యసి.

**61. వృద్ధులకు, గురువులకు, సురులకు**
**విప్రులకు, తాపసు లతిథులకు**
**కర్మఠులకున్, పశులు చెట్లకు**
**వందనంబున్ సేతువా?**

తా॥ నీవు గురువులకు, వృద్ధులకు, తపోధనులకు, దేవతలకు, అతిథులకు, గోవులకు, వృక్షంబులకు కర్మిష్ఠులైన బ్రాహ్మణులకు నమస్కరించుచున్నావు కదా!

శ్లో॥ కచ్చి దర్థేన వాధర్మ మర్థం ధర్మేణ వా పునః,
ఉభౌ వా ప్రీతిలో భేన కామేన చన బాధనే.

**62. ధర్మమర్థము లార్జించుట**
**మిక్కిలిగ ఆవశ్యకంబే**
**సుఖము కామము కొఱకు వాటిని**
**నీవు వీడవుగా భళా!**



తా॥ నీవు ధర్మమును విడచి కేవలము అర్థము నార్జించుటకే యత్నించుట లేదు కదా! అర్థము నార్జించు ఆశతో ధర్మార్జనంబును మరువవు కదా! సుఖము కొరకు గాని కామేచ్ఛ కొరకు గాని ధర్మ అర్థములు రెండిటినీ నీవు త్యజించుట లేదు కదా!

శ్లో॥ కచ్చి దర్థం చ కామంచ ధర్మం చ జయతాం వర!,
విభజ్య కాలే కాలజ్ఞ! సర్వా స్వరద! సేవసే,

**63 ధర్మమున్ ప్రాతః సమయమున**
**అర్థమున్ అపరాహ్ణమందున**
**కామమున్ సంధ్యా సమయమున**
**ఆచరింతువుగా సదా?**

తా॥ జయశీలురైన వారిలో ఉత్తముడవు, కాలజ్ఞుడవు, వరప్రదుడవూ అయిన భరతా! నీవు ధర్మము, అర్థము కామము అను మూడు పురుషార్థములను



చక్కగా విభజించి ఆయా కాలమునకు తగిన దానిని ఆయా కాలమున సలుపుచున్నావు కదా! అనగా పూర్వాహ్ణ కాలమున ధర్మమును, అపరాహ్ణ కాలమున అర్థమును, సాయంకాలమున కామమును అవలంభించుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిత్తే బ్రాహ్మణా శ్శర్మ సర్వశాస్త్రార్థ కోవిదాః,
ఆశంసన్తే మహాప్రాజ్ఞ! పౌర జానపదై స్సహ.

**64. మహా పండితుడవౌ భరతా**
**శాస్త్రజ్ఞానులు అయిన విప్రులు**
**పల్లె వాసులు నాగరికులున్**
**నీ సుఖము కాంక్షింతురా?**

తా॥ మహా పండితుడవైన భరతా! సమస్త శాస్త్రంబుల నెరింగిన బ్రాహ్మణులును, పట్టణంబులలో నివసించు నాగరీకులును, గ్రామంబులలో



నివసించు గ్రామస్థులును, నీ సుఖమునే కాంక్షించు చున్నారు కదా!

శ్లో॥ నాస్తిక్య మనృతం క్రోధం ప్రమాదం దీర్ఘ సూత్రతామ్,
ఆదర్శనం జ్ఞానవతా మాలస్యం పఞ్చవృత్తితామ్.

**65. నాస్తికత, అనృతము, కామము,**
**అజాగ్రత్తయు, అలసతత్వము**
**జ్ఞానులన్నను తిరస్కారము**
**మత్తు, రాజుకు తగవురా.**

శ్లో॥ ఏకచిన్తన మర్థానా మనర్థజ్ఞైశ్చ మన్త్రణమ్,
నిశ్చితానా మనారమ్భం మన్త్రస్యా పరిరక్షణమ్.

**66. ఇంద్రియంబుల పారవశ్యము,**
**ఏకచింతన, మూర్ఖ యోచన,**
**మంచి మంత్రము జేయకుండుట**
**కదు అనర్థము తమ్ముడా!**

శ్లో॥ మఙ్గళాద్యప్రయోగంచ ప్రత్యుత్థానం చ సర్వతః,
కచ్చిత్త్వం వర్జయన్యేతా న్రాజదోషాం శ్చతుర్దశ.

**67. మనసులో మాటలను జెప్పుట**
**నిద్రలేస్తూ చూచుటద్దము**
**మూక శత్రుల నెదుర్కొనుటయు**
**దోషములురా భరతుడా!**

(65, 66, 67 శ్లోకములకు)
తా॥ భరతా! పాలకులు పదునాల్గు 'రాజదోషములను' విసర్జించవలయును. అవి ఏవనగా.... నాస్తికత్వము, అసత్యము, పిచ్చి కోపము, ఏమరుపాటు, తలచిన పనిని ఆలస్యముగా జేయుట, జ్ఞానులను అలక్ష్యము చేయుట, (తిరస్కరించుట) మత్తునందుండుట, ఇంద్రియముల పారవశ్యత, మంత్రులనలక్ష్యం చేసి తానే స్వంత ఆలోచనలములు జేయుట, ఏమాత్రమూ



పరిజ్ఞానము లేని వారి ఆలోచనలు స్వీకరించుట, బాగుగా ఆలోచించిన వాని నమలు జేయకుండుట, తన ఆలోచనలను అందరికీ బహిరంగ పరచుట, తెల్లవారుతూనే అద్దములో జూచుకొనుట మొదలగు అమంగళమైన పనుల జేయకుండుట, ఒకే సమయమున శత్రువులంరినీ ఎదుర్కొని యుద్ధము చేయాలని నిశ్చయించుట. నీవు ఆ దోషములను విసర్జింతువు కదా!

శ్లో॥ దశపఞ్చ చతుర్వర్గా న్సప్తవర్గం చ తత్త్వతః,
అష్టవర్గం త్రివర్గం చ విద్యా స్తిస్రశ్చ రాఘవ!.

**68. పదియు, నైదును, నాల్గు వర్గము**
**లేదు, మూడును వర్గములను**
**మూడు విద్యలు నేర్చినావా?**
**పండితుడవౌ భరతుడా!**



శ్లో॥ ఇన్ద్రియాణాం జయం బుద్ధ్వా షాడ్గుణ్యం దైవమానుషమ్,
కృత్యం వింశతివర్గం చ తథా ప్రకృతిమణ్డలమ్.

**69. ఇంద్రియంబుల వశీకరణము,**
**ఆరుగుణములు, దైవమున్నూ**
**మానుషంబును, భేదకార్యము**
**ఎరిగితివిగా నాయనా!**

శ్లో॥ యాత్రాదణ్డవిధానం చ ద్వియోనీ సన్ధివిగ్రహౌ,
కచ్చి దేతా న్మహాప్రాజ్ఞ! యథావ దనుమన్యసే

**70. నీవు వింశతి వర్గములనూ**
**ప్రకృతి మండలములను బాగుగ**
**తరచి వాటిని తెలిసికొందువ?**
**బుద్ధిశాలీ! భరతుడా!**



**తగని వాటిని స్వీకరింపక**
**తగిన వాటిని స్వీకరింపుచు**
**పూర్తిగా అంగీకరింపుచు**
**మెలగుచుందువ తమ్ముడా?**

(68, 69, 70 శ్లోకములకు)
తా॥ మహా పండితుడవైన భరతా! నీవు పదివర్గములనూ, ఐదు వర్గములను, నాలుగు వర్గములను, ఏడువర్గములను, ఎనిమిది వర్గములను, మూడు వర్గములను, మూడేసి విద్యలను, ఇంద్రియ వశీకరణమునూ, ఆరు గుణములనూ, దైవమునూ, మానుషంబునూ, భేదకార్యంబునూ, వింశతి వర్గమునూ, ప్రకృతి మండలంబులను, చక్కగా నెరింగి త్యజించవలసిన వానిని త్యజించి, అంగీకరించవలసిన వానిని అంగీకరించుచున్నావు కదా!

శ్లో॥ మన్త్రిభి స్త్వం యథోద్దిష్టై శ్చతుర్భి స్త్రిభి రేవ వా,
కచ్చిత్సమస్తై ర్వ్యస్తై శ్చ మన్త్రం మన్త్రయసే మిథః.

**71. నలుగురైనన్ ముగ్గురైనను**
**మంత్రులందరితోటి ఒక పరి**
**విడిగ ఇంకొక మారు చర్చలు**
**చేయుదువుగా భరతుడా**

తా॥ నీవు శాస్త్రోక్త లక్షణంబులు గల మంత్రులను నలుగురిని గాని, ముగ్గురిని గాని సమావేశ పరచి వారందరితో కలిసి ఒక పర్యాయము, విడివిడిగా ఒక పర్యాయము ఆలోచించి వారి వారి అభిప్రాయములను తెలిసికొనుచున్నావు కదా!

శ్లో॥ కచ్చిత్తే సఫలా వేదాః కచ్చిత్తే సఫలాః క్రియాః,
కచ్చిత్తే సఫలా దారాః కచ్చిత్తే సఫలం శ్రుతమ్.



**72 నీవు చదివిన వేద శాస్త్రాల్**
**అగ్ని కార్యములనుష్ఠానము**
**సత్ స్వభావము సదాచారము**
**నీకు నేర్పున భరతుడా?**

**నీవు ఆర్జించిన ధనంబులు**
**దాన భోగపు ఫలములిచ్చున**
**నీదు భార్యలు రతి సుఖంబును**
**సంతతిన్ బొందేరుగా?**

తా॥ నీవు చదివిన వేదములన్నిటినీ అగ్నిహోత్రాది అనుష్ఠానములచే సఫలము చేసుకొనుచుంటివి కదా! నీవార్జించుచున్న ధనమును దానమునకు భోగమునకు రెంటికీ వినియోగింతువు కదా! నీ భార్యలు రతిజేతను సత్సంతానము చేతనూ సఫలురై యున్నారు కదా! నీవు విన్న శాస్త్రములు నీమంచి స్వభావము చేతనూ, మంచి నడవడికతోనూ సత్ఫలితముల నిచ్చుచున్నవి కదా!



శ్లో॥ కచ్చిదే షైవతే బుద్ధి ర్యథోక్తా మమ రాఘవః,
ఆయుష్యా చ యశస్యా చ ధర్మ కామార్థసంహితా.

**73. చతుర్విధ పురుషార్థములను**
**కీర్తి దీర్ఘాయువుల నొసగే**
**బుద్ధి నాకున్నట్టి విధమున**
**నీకు కలదా భరతుడా?**

తా॥ భరతా! దీర్ఘాయువును, కీర్తినీ, ధర్మార్థ కామములను, చక్కగా సిద్ధింపజేయగలిగిన బుద్ధి ఇప్పుడు నాకు ఉన్నట్లు నీకునూ ఉన్నది కదా!

శ్లో॥ యాం వృత్తింవర్తతే తాతో యాం చనః ప్రపితామహాః,
తాం వృత్తిం వర్తసే కచ్చి ద్యా చ సత్పథగా శుభా.

**74 మనకు తండ్రి దశరథ భూపతి**
**తాతలందరు వాసికెక్కిన**
**అనింద్యంబౌ సన్మార్గపు**
**వృత్తినే జేకొంటివా?**



తా॥ మన తండ్రి దశరథ మహారాజు, తాతముత్తాతలైన ఇక్ష్వాకులందరూ ఏవృత్తిని అవలంబించిరో, ఏది సన్మార్గ యుక్తమో, నిందలేనిదో అటువంటి వృత్తిని అవలంబించుచుంటివి కదా!

శ్లో॥ కచ్చి త్స్వాదుకృతం భోజ్య మేకో నాశ్నాసి రాఘవ!
కచ్చి దాశంసమానేభ్యో మిత్రేభ్య స్సమ్ప్రయచ్ఛసి.

**75. ఒక్కడివె మధురాన్నమంతయు**
**తినవుగా? మిత్రుల కభీష్టము**
**లిచ్చుచుందువు గదా! ప్రీతిన్**
**తృప్తినిత్తువ భరతుడా?**

తా॥ భరతా! మధురాన్నంబులను నీవొక్కడివే భుజింపవు కదా! నీ మంచి స్నేహితుల కభీష్టముల నిత్తువు కదా!

శ్లో॥ రాజా తు ధర్మేణ హి పాలయిత్వా
మహమతి ర్దణ్డధరః ప్రజానామ్,
అవాప్య కృత్స్నాం వసుధాం యథావ
దిత శ్చ్యుత స్స్వర్గ ముపైతి విద్వాన్.

**76. పండితుండై బుద్ధిశాలై**
**ప్రజాశిక్షణ భారమెంచిన**
**యధా న్యాయంబుగా భూమిని**
**రాజు పాలింపగనగున్**

**అట్టి రాజుకు ఇహ సుఖంబులు**
**స్వర్గ ప్రాప్తియు దక్కు చివరకు**
**ఇట్టి విధమున రామచంద్రుడు**
**భరతునిన్ ప్రశ్నించెను.**



తా॥ రాజు పండితుడై, మంచి బుద్ధిశాలియై, ప్రజలను శిక్షించు భారము నిష్పక్ష పాతముగా వహించుచూ రాజ్య పాలనము చేసినచో అతడు ఈ లోకమున సమస్త భూనాధుడై సకల సుఖంబులను ఇహలోకంబున అనుభవించి అంత్యంబున స్వర్గ ప్రాప్తి నొందును.

**ఈ విధముగా రాజకుల భూషణుడైన శ్రీరామచంద్రమూర్తి తనను జూడవచ్చిన భరతుని తన తొడపై కూర్చుండజేసి ఆప్యాయముగా ప్రశ్నల పర్వము జెప్పెను.**

ఇది శ్రీ వాల్మీకి మహర్షి విరచితమైన
శ్రీమద్రామాయణం లోని
అయోధ్యాకాండము నందలి
**"కచ్చిత్ సర్గము"** అను
నూరవ సర్గము సమాప్తము.







